REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | శుక్రవారం 20-3-59

# జమీన్ రైతు

సంపుటి 31 § సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి § సంచిక 12

## సహకార వ్యవసాయంపట్ల • • •

# దేశంలో దినదినాభివృద్ధిజెందుతున్న వ్యతిరేకత!

# రాష్ట్ర మంత్రివర్గాలు, కాంగ్రెస్ సంఘాలలో విభిన్న ధోరణులు

## వామపక్షాలు సైతం దీనిని సమర్థించడంలేదు

తన వాదబలంతో వ్యతిరేకులను సమ్మతింపజేసుకోవడం బదులు, ప్రధాని శ్రీ నెహ్రూ, సహకార సమష్టివ్యవసాయం విషయంలో భయసందేహాలు వెలిబుచ్చిన వారిని దూరం జేసుకుంటున్నారు. వారిని అభివృద్ధినిరోధకులక్రింద, పార్టీవ్యతిరేకుల క్రింద, దేశాభ్యుదయాన్ని కాంక్షించనివారిక్రింద జమకడుతున్నారు. సహకార వ్యవసాయం మన పరిస్థితులకు ఎట్లా తగివుంటుంది, ఎట్లా ఆచరణసాధ్యం అనేది నెహ్రూ చెప్పడంలేదు. విమర్శకులను సహేతుకంగా ఎదుర్కొనలేకున్నారు. కోట్లాది రైతుల జీవిత సమస్యను కేవలం తన ప్రతిష్ఠగా దీసుకుని, పట్టుదల పెంచుకొని, మిన్నువిరిగి మీదబడినా అమలుజరిపేది జరిపేదేనని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చీలికవచ్చినా లెక్కచేయనంటున్నారు.

కాంగ్రెస్ కార్యవర్గం కడకు యీవిషయంలో కాంగ్రెస్ వాదుల నోళ్లకు తాళంవేసింది వ్యతిరేకంగా మాట్లాడితే బయటకు గెంటుతానంటున్నది. వీటి నమలుజరిపే బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రుల కప్పగించబడింది.

దేశంలో సహకార వ్యవసాయాన్ని వ్యతిరేకించేవారు రోజురోజుకు ఎక్కువవుతున్నారు. పత్రికలు, నాయకులు, రైతాంగం ముక్తకంఠంతో యిది మనకు సరిపడదని ఘోషిస్తున్నారు. సీలింగుల నిర్ణయాన్నిమాత్రం వ్యతిరేకించేవారు లేరు. కాంగ్రెస్ వాదులలో కాంగ్రెస్ మంత్రులలోకూడా సహకార వ్యవసాయంపట్ల సుముఖత లేదు. వివిధరాష్ట్రాలలోని పరిస్థితినిగూర్చి 'లింక్' అనే సహకార వ్యవసాయాన్ని బలపరచే ఢిల్లీ వారపత్రిక యిచ్చిన సమాచారాన్ని పాఠకుల సౌకర్యార్థం దిగువయిస్తున్నాము. ఇటు రైతాంగము, రైతు నాయకులు, కడకు కాంగ్రెస్ వాదులుగూడా సమర్థించని సహకార వ్యవసాయాన్ని ప్రధాని నెహ్రూ ఎట్లా అమలు జరుపుతాడో ఆశ్చర్యంగా వున్నది. వాస్తవికతను గుర్తించకుండా తొందరపడితే విఫలం గావడమే గాకుండా, విషఫలితాలకు దారితీసిన వారౌతారు. అదలింపులతో, బెదరింపులతో మాత్రం యిలాంటి సంస్కరణలను అమలు జరుపబూనడం అన్యాయమే అవుతుంది.

వివిధ రాష్ట్రాలలో సహకార వ్యవసాయానికి సంబంధించి పరిస్థితులు పరిశీలించండి..

### ఉత్తర ప్రదేశ్

శ్రీ ప్రధాని నెహ్రూ స్వరాష్ట్రం. దేశంలో కెల్లా పెద్దరాష్ట్రంగూడా. ఈ రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ చరణసింగ్ నాగపూరులో సహకార వ్యవసాయాన్ని పూర్తిగా వ్యతిరేకించిన వ్యక్తి. కాని చివరన క్రమశిక్షణకు లోబడిన కాంగ్రెస్ వాదిగా తీర్మానాన్ని ఆమోదించాడు. చరణసింగ్ సహకార వ్యవసాయంపై ఒక పుస్తకం వ్రాశారు. "సహకార వ్యవసాయం ఏ పరిణామాలకు దారితీస్తుంది?" అనే తన పుస్తకంలో, సహకార వ్యవసాయం దేశాన్ని ఒక పెద్ద కారాగారంగానో, లేక బ్రహ్మాండమైన వ్యవసాయ కర్మాగారంగానో మార్చివేస్తుందని ఆయన అభిప్రాయం వెలిబుచ్చాడు. పెద్దపెద్ద కమతాలకు, యాంత్రిక వ్యవసాయానికి యీయన వ్యతిరేకి. దీనివల్ల వుత్పత్తి తగ్గుతుందని వారి దృఢవిశ్వాసం. వ్యవసాయం వ్యక్తిగతంగా జరిగే షరతుకు లోబడి, సేవా సహకార సంఘాలను మాత్రం వారు ఆమోదిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్; చరణసింగ్ సహకార వ్యవసాయం గ్రంథానికి సానుభూతిపూర్వకంగా ఉపోద్ఘాతం వ్రాస్తూ సహకార వ్యవసాయం, సమిష్టివ్యవసాయానికి ప్రథమ సోపానమని వెలిబుచ్చారు. నాగపూరు కాంగ్రెస్‌కు కొద్దిరోజులముందు జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో, శ్రీ సంపూర్ణానంద్ తన రాష్ట్రములో కలిగిన అనుభవం దృష్ట్యా, భారతదేశంలోని పరిస్థితులకు సహకార వ్యవసాయం సరిపడదని స్పష్టంగా ఉద్ఘాటించారు. నాగపూరు తీర్మానాలను అమలు జరుపుతామని శాసనసభలో ముక్తసరి మాటలతో చిన్నప్రకటన చేయడం తప్ప: ముఖ్యమంత్రి తన పూర్వపు అభిప్రాయాలను మార్చుకున్నారనుటకు ఆధారాలు లేవు.

ఇక తక్కిన కాంగ్రెస్‌వాదులదృష్టి పదవులమీద లగ్నమైవున్నదే గాని, భూసంస్కరణలనుగూర్చి వారు ఆలోచించడమేలేదు. మంత్రివర్గముగాని, వ్యతిరేక వర్గములలో ఏది సహకారవ్యవసాయాన్ని సమర్థిస్తుందో, ఏది వ్యతిరేకిస్తున్నదో తెలియడంలేదు.

ప్రజాసోషలిస్టుపార్టీ కేంద్ర ప్రభుత్వం మీద దండయాత్ర చేయడానికే గాని, యీ సమస్యమీద [illegible]లేదు. కమ్యూనిస్టులుమాత్రం నామకార్థం దీనినిసమర్థిస్తూ మాట్లాడారు.

### ఆంధ్ర

ఆంధ్రరాష్ట్రంలో పరిస్థితి మనకు తెలియనిదికాదు. కాంగ్రెస్ సంస్థలోగాని, శాసనసభ పార్టీలోగాని సహకార వ్యవసాయానికి అనుకూలురు కంటే, ప్రతికూలురే ఎక్కువగా వుంటారు. అసలు భూగరిష్ఠ పరిమితుల నిర్ణయమే వివాదాస్పదంగా వున్నది. వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి భూసంస్కరణలకు వ్యతిరేకంగా బహిరంగంగానే ప్రకటనలు గావిస్తున్నారు. మంత్రులు శ్రీయుతులు పట్టాభిరామారావు, కొండా వెంకటరంగారెడ్డి, జె. వి. నరసింగరావుగారలు పెద్ద భూస్వాములు. వారు నేటి భూవ్యవస్థలో మార్పుకు అంగీకరించలేరు. ప్లానింగు మంత్రి వల్లూరు బసవరాజు మంత్రివర్గంనుండి వైదొలగడంతో, సంస్కరణల సమర్థింపులో రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు, సహకార మంత్రి శ్రీ మెహ్దీనవాజ్ గారలు ఏకాకులయ్యారు. వ్యవసాయమంత్రి ప్రకటనలను కార్యకలాపాలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు సహించడం, గరిష్ఠపరిమితి నిర్ణయం పట్ల వారి విముఖతకు చిహ్నంగా భావిస్తున్నారు. ఈ సహకార సంస్థలపట్ల ఒక్క మెహ్దీనవాజ్ మాత్రం వుత్సాహంగా వున్నారు. రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి సహకార వ్యవసాయానికి సుముఖులే. కాని రాష్ట్రకాంగ్రెస్‌లో నాగపూరు నిర్ణయాలను వ్యతిరేకించే ప్రబలమైన శక్తులు వున్నవనేది వారికి తెలియకుండా పోలేదు. రంగా వారి అనుచరులు చేస్తున్న వ్యతిరేక ప్రచారాన్ని అఖిలభారత నాయకులు వమ్ముచేయగలరని వారి నమ్మకం.

రంగాగారి అనుచరులు కొందరు కాం

—కొరవ 12 వ పేజీలో

నెల్లూరు ట్రంకురోడ్డులో

పెద్ద సరిక్రొత్త కాఫీహోటల్

శ్రీనివాస భవన్

ప్రారంభం : : 25-3-59

ఉత్తమ తరగతి కాఫీ - రుచిగల ఫలహారములు - శీతల పానీయములు - కోరినంత మర్యాద - అన్నియు మీకు యిచ్చట లభించగలవు.

దయచేసి మా అర్ధాల భవనమునకు ఒకసారి విచ్చేయండి.




# రావణ విజయపరంపర

(గత సంచిక తరువాయి)

నరజాతిని కంపింపఁజేయుచున్న నా రావణుఁడు ఆకాశమార్గమున పోవుచున్న నారదునిఁ గాంచి నమస్కరించి కుశలమడిగెను. అంత నా దేవర్షి నారదమహర్షి రావణునిఁ గని, "రాక్షసాధిపా! నీ వంశమునకు తగిన యఖండ బలపరాక్రమాదులకు కడుంగడు సంతసించితిని. నీ వింతవరకు నొనర్చిన సంగ్రామములు మిక్కిలి ప్రశంసనీయములు. అయినను నీకు ఒక సంగతి చెప్పెద నాలకింపుము. నాయనా, రావణా! నీవు దేవాదులచే వధ్యుఁడవు కానివాఁడవై కేవలము మృత్యువశులైన అల్పమానవుల నేల నిష్కారణముగా చంపెదవు? సకల రోగములతోడను, సమస్త వ్యసనములతోడను కూడి దైవ వంచితులగు స్వల్పమానవులను చంపిన ప్రయోజనమేమి? మనుష్యలోకములోని మానవులపాట్లు చూచితివి గదా! కొందఱు భోగలాలసులై యుండ మఱికొందఱు ఆర్తనాదులై యున్నారు. బంధువర్గ మోహితులై రానున్న క్లేశము లెఱుఁగక యున్నారు. మోహముచేతనే చచ్చియున్నారు. నీవు నిస్సంశయముగా మానవలోకము జయించినవాఁడవే. ఈ అల్పమానవు లెప్పటికైనను యమపురి కేఁగవలసినవారే గదా! ఓ రావణా! నీకు పరాక్రమశక్తి యుండెనేని యముని నిగ్రహింపుము. అతనిని జయించిన నీవు సమస్తలోకములను జయించినవాఁడ వగుదువు" అని చెప్పఁగా రావణుఁడు నారద మహర్షితో, "కలహప్రియుఁడవగు నో దేవా! నేను ముందు పాతాళమును జయించి, రసాలయమగు సముద్రమును మథించి అమృతము పడయవలెనని యున్నాను. కాని ఇప్పుడు నీవు చెప్పిన మాటలచొప్పున దిక్పతులనే నలుగురు లోకపాలురను జయించెదనని ప్రతిజ్ఞ పట్టియుండుట వలన నేను యముని జయించుటకు బయలుదేరుచున్నాను" అని చెప్పి మహర్షికి నమస్కరించి మంత్రులతో దక్షిణదిక్కునకు బయలుదేరెను. అంత నారదుఁడు ముహూర్తకాలము ధ్యానపరుఁడై "ఆయువు క్షీణింపఁగానే మూఁడులోకముల కంతమొందించు నంతకుని కెట్లంతము కాఁగలదు? ఎవఁడు సద్వృత్తములకు, దుష్కృతములకు సాక్షియై వెలుఁగొందుచున్నాఁడో, మఱియు లబ్ధసంజ్ఞులగు లోకముల నెవఁడు జయింపఁగలఁడో, ఎవరికి భయపడి ముల్లోకములవారు భారముల వహించుచున్నారో, మఱియు దుష్కృత, సుకృతములనుగూర్చి ఎవఁడు విధాతయు, ధాతయునై ముజ్జగముల జయించి తన స్వాధీనమున నుంచుకొనెనో యట్టి యముని ఈ రావణుఁడెట్లు జయింపఁగలఁడో చూతునుగాక! ఇప్పుడే యమపురి కేఁగెదను." అని మనంబున తలపోసి నారదుఁడు యమునిపురికి బయలుదేరెను.

రఘునందనా! నారదుఁ డట్లతివేగముగా బయలుదేరి యముని ఇంటికి వచ్చెను. యముఁడు బ్రహ్మర్షినిఁ గాంచి అర్ఘ్యపాద్యాదులచే సత్కరించి సుఖాసీనుఁ గావించి, "మహాత్మా! నీవు కుశలంబేగదా. నీ రాకకు కారణ మేమి?" యని యడుగ నారదుఁడు వానికి, "ధర్మరాజా! నే వచ్చిన కతంబు చెప్పెద నాలకింపుము. దశగ్రీవుఁడను రాక్షసరాజు జయింప శక్యముకాని నిన్ను జయించి స్వాధీనము చేసికొనఁదలఁచి వచ్చుచున్నాఁడు. నీవు ప్రతిక్రియ నాలోచింపుము." అని తెలియఁజేసెను. అంతలోనే రావణుని పుష్పక విమానము గోచరంబయ్యెను. రావణుఁడు తిన్నగా యముని పట్టణము సమీపించి యచ్చట తమ సుకృత దుష్కృత ఫలముల ననుభవించుచున్న ప్రాణులను గాంచెను. అందు పాపాత్ములైన ప్రాణులు నానావిధములైన నరకబాధల ననుభవించుచు యమునిచే శిక్షితులై యుండుటను గాంచి రావణుఁడు కనికరించి యా ప్రాణులనందఱిని నొక్కపరి వారి వారి శిక్షలనుండి విడిపించెను. ఆ ప్రాణులు ముహూర్తమాత్రము సుఖము ననుభవించిరి. రావణునివలన విడిపింపఁబడిన ప్రేతములను గాంచి కావలియున్న యమకింకరులొక్కపరి రావణునిపై కయ్యమున కుఱికిరి. యమపురిలో గొప్ప హాలాహలశబ్దము బయలుదేరెను. యమకింకరులు పలురకము లాయుధములనుగొని రావణుని పుష్పకముపై వర్షించిరి. రావణునికి యమదూతలకు ఘోర సంగ్రామము జరిగెను. ఇరుపక్షములకు భయంకరాయుధములతో తీవ్రపోరాటము జరిగెను. పుష్పకముపైనున్న రావణునిపై యమకింకరులు ఆయుధముల వర్షించుచు ఊపిరితిరుగక చేసిరి. రావణుఁడంత విమానముడిగ్గి ధనస్సు ధరించి మహోగ్రుఁడై పాశుపతాస్త్ర మందు సంధించి యమభటులపై విడిచెను. ఆ ఘోర యస్త్రధాటికి యమకింకరు లందఱు భస్మమైరి. రావణుఁడంత విజయగర్వముతో భీకర సింహనాదము గావించెను.

దశగ్రీవుని బెట్టిదంపుఁ గేకవిని యముఁ డప్పుడు తన బలము క్షీణించుటను, రావణుఁడు జయముపొందుటను గ్రహించి వెంటనే మృత్యువు పాశ ముద్గరములను ధరించి రథారూఢుఁడై యుద్ధభూమికి బయలుదేరెను. రథమున కాలదండమను యముని భయంకరాయుధము ప్రజ్వరిల్లు చుండెను. యముఁడు యుద్ధసన్నద్ధుఁడై పోవుచుండ ముల్లోకములు సంక్షోభించెను; దేవతలు కంపించిరి; సకల ప్రాణులు భీతిల్లెను. రణరంగమునకు మృత్యుదేవతతోకూడ వచ్చియున్న యమునిఁ గాంచి రావణ మంత్రులు భయపడి లంఘించిరి. రావణుఁ డేమాత్రము చలింపలేదు. వెంటనే యమరావణ యుద్ధము ప్రారంభమయ్యెను. యముఁడు నానావిధ యుధములను, బాణములను రావణునిపై వర్షించెను. రావణుఁడు ప్రతిక్రియ చేయుట కశక్తుఁడాయెను. కాని రణమునుండి విముఖుఁడు కాలేదు. అట్లు యమరావణులకు ఏడు రాత్రులు కొమ్మి యుద్ధము జరిగెను. దేవగంధర్వ మహర్షాదులు, బ్రహ్మదేవుఁడు యుద్ధభూమికి వచ్చి వీక్షించుచుండిరి. యమరావణుల యుద్ధము గొప్ప ప్రళయమును గొనివచ్చినట్లుండెను. అప్పుడు రావణుఁడు తటాలున విజృంభించి ధనస్సును ఎక్కుపెట్టి మృత్యువును, సారథిని, యముని వేలకొలఁది బాణములతోఁ గొట్టి బాధించెను. అప్పుడు యముని ముఖమునుండి పొగతోఁగూడిన గొప్ప అగ్నిజ్వాలలు ప్రజ్వరిల్లెను. మృత్యువు కోపోద్దీపితుఁడై యమునిఁ గాంచి, "ధర్మరాజా! నన్ను యుద్ధమున కంపుము. ఈ పాపాత్ముని నిప్పుడే వధించెదను. వీనికేమంత దేవర. ఎందఱో దుష్టులు నా పాలఁబడి చచ్చిరిగదా? ఈ రక్కసుఁడే మాత్రపువాఁడు! నా దృష్టిపడిన వాఁడు చావక తప్పించుకొనఁజాలఁడు అది నా నైసర్గిక స్వభావము. నన్ను పంపుము," అనుచుండ యముఁడు వానిని వారించి తానే రాక్షసుని చంపెదనని పలికి తన కాలదండమును పట్టి పైకెత్తెను. అప్పుడు కాలదండము రక్కసుని ప్రాణముల హరించుటకు మహోజ్జ్వలముగా తేజరిల్లుచుండెను. దేవతలు భయపడిపోయిరి. యముఁడా కాలదండమును రావణునిపై ప్రయోగింపఁబోవుచుండ బ్రహ్మదేవుఁడు ప్రత్యక్షమై, "ఓ యమధర్మరాజా! వలదు, వలదు. ఈ కాలదండము ప్రయోగింపవలదు. ఇది రక్కసుని చంపఁజాలదు. రావణునికి నేను వరమొసఁగితిని. నేనిచ్చిన వరమును నీ వనృతము చేయవలదు; నామాట యనృతమయ్యెనేని ముల్లోకములు ననృతమగును. ఈ కాలదండము భయంకరమైనది; ప్రాణిని హరించునది. నీవిప్పుడు దీనిని ప్రయోగించితివేని మిత్రులను శత్రులనుకూడ హరించును. నేను దీనిని మృత్యుదేవత కొఱకు తొల్లి సృజించితిని. ఒకవేళ నీవు దానిని ప్రయోగించిన తదుపరి రావణుఁడు చచ్చినను, చావకున్నను నా మాట వ్యర్థమగును. లోకక్షేమము కోరువాఁడవేని నా మాట యథార్థము చేసి కాలదండమును దింపుము," అని చెప్పఁగానే యముఁడు బ్రహ్మయాజ్ఞ ప్రకారము కాలదండమును మఱలించి అచ్చోటనుండి అంతర్ధానమయ్యెను. రావణుఁడన్నతో తనజయమును చాటించుకొని పుష్పకమెక్కి యమపురినుండి వెడలిపోయెను. నారదుఁడు సంతోషాతిరేకుఁడయ్యెను.

అనంతరము రావణుఁడు మారీచాది మంత్రులతో పుష్పకమెక్కి బయలుదేరి దైత్యులచేతను, ఉరగులచేతనుకూడి వరుణదేవునిచే పరిపాలింపఁబడుచున్న పాతాళమునకు వెడలి భోగవతీపురము ప్రవేశించి అచ్చటి నాగులను వశపఱచుకొని సంతుష్టుఁడై యచ్చటనుండి బయలుదేరి మణిమతి యను పట్టణమునకుఁబోయెను. అచ్చట వరబలగర్వితులగు నివాతకవచులను రాక్షసులఁగని రావణుఁడు వారిని యుద్ధమునకు రమ్మని పిలిచెను. ఆ రాక్షసబలియువురు సంతోషముతో రావణు నెదుర్కొనిరి. అట్లు ఇరుపక్షములకు నొక్క సంవత్సరము ఘోరయుద్ధము జరిగెను. కాని జయాపజయములు ఏ పక్షమునకు కలుగలేదు. అంత బ్రహ్మ ప్రత్యక్షమై నివాతకవచులను యుద్ధమునుండి వారించి రావణునితో చెలిమి చేసికొనుమని యానతిచ్చెను. అంత రావణ నివాతకవచులు అగ్నిసాక్షిగా చెలిమి చేసికొని ఒక్క సంవత్సరము పట్టణమున ఆనందానందముతో కాలముగడిపెను. ఆ సమయమున రావణుఁడు నివాతకవచుల కడ [illegible] మాయలు నేర్చుకొనెను. తదుపరి రావణుఁడు బయలుదేరి రసాతలములో సంచరించుచు యశ్మనగరముఁ జని కాలకేయులను రక్కసులనువధించి తరువాత యుద్ధమున రాక్షసులను నాలుకతో నాకివైచుచుండు శూర్పణఖ భర్త, తన బావమఱది యగు విద్యుజ్జిహ్వుని కత్తితో నఱికివైచెను. అనంతరము రావణుఁడు వరుణమందిరముగాంచి యచ్చట క్షీరమును వర్షించుచున్న కామధేనువునుగాంచెను. ఆ కామధేనువు పొదుగునుండి స్రవించు క్షీరము వలననే పాలసముద్రమేర్పడెను. ఆ పాల్కడలినుండియే చల్లని కాంతులు వెదఁజల్లు చంద్రుఁడు పుట్టెను. ఆ కామధేనువే శార్వరుని వాహనమైన నందిని కనెను. సురసుమదిను పరమఋషులా సముద్రము నాశ్రయించి జీవించుచుండిరి. స్వధను భుజించువారికి స్వధను, దేవతలకమృతము ఆ సముద్రమునుండియే ఉద్భవించినవి. మానవు లా కామధేనువును సురభియని పిలుతురు. అట్టి యద్భుతమాహాత్మ్యముగల నా కామధేనువునకు రావణుఁడు ప్రదక్షిణముగావించి వరుణుని పట్టణము ప్రవేశించెను.

అచ్చట వరుణసేనాధ్యక్షులనుగాంచి వారి రాజుని యుద్ధమునకు పిలువుఁడని చెప్పి పంపెను. అప్పుడు వరుణపుత్రులు మనుమలు తనసేనలతోఁగూడి రథములపై యుద్ధమునకు వచ్చిరి. వరుణుసేనకు రావణమంత్రులకు దారుణయుద్ధము జరిగెను. క్షణకాలములో వరుణసేనకూలెను. అంత కామగమనము కల వరుణపుత్రులు పుష్పకవిమానముతో సమానముగా నాకాశమార్గము ప్రవేశించి వాడి తూపులను ప్రయోగించి రావణుని విముఖుని చేసిరి. అప్పుడు రావణమంత్రి మహోదరుఁ డుగ్రుఁడై వరుణ పుత్రుల రథములగొట్టి పడఁగొట్టెను. కాని వరుణపుత్రులు రథములు లేకుండఁగనే ఆకాశముననిలిచి మహోదరుని తమ బాణములతో పొడిచి రావణుని వెంబడించిరి. వారికి రావణునికి దారుణమైన ధనుర్యుద్ధము జరిగెను. కడకు రావణుఁడు వరుణపుత్రులను శరములతో పీడించి నేలఁబడఁగొట్టి బెట్టిదంపు అంకె వేసెను. క్రిందపడిన వరుణపుత్రులను పరిచారికు లెత్తుకొనిపోయిరి. తరువాత రావణుఁడు వరుణునినే తనతో యుద్ధముసేయుటకు పిలిచికొనిరమ్మని ప్రహస్తునికి చెప్పఁగా ప్రహస్తుఁడు వరుణుఁడు బ్రహ్మలోకమునకు పోయియుండెనని ఎఱింగించెను. అంత రావణుఁడు వరుణనగరములో తన విజయమును చాటించుకొని యటనుండి బయలుదేరి పోయెను.

[ఇక్కడనుండి ప్రక్షిప్తసర్గములు 13 లోని 5 సర్గములు ప్రారంభము]

అట్లు వరుణపురమునుండి బయలుదేరి రావణుఁడు మఱల అశ్మనగరము విహరించుచుండ నచ్చట వైడూర్యతోరణములుగట్టి, ముత్యాలముగ్గులుతీర్చి, నవరత్నములతో నలంకరింపఁబడియున్న యొక బంగారు సౌధమును గాంచెను. రావణుఁడా సౌధమున నెవ్వఁడు వసించుచుండెనో చూచిరమ్మని ప్రహస్తుని పంపెను. ప్రహస్తుఁడు తిన్నగా భవనమునకుచని ఏడు కక్ష్యలదాటి నొక దివ్యపురుషునిఁ గాంచివచ్చి రావణుని కా సంగతి తెలియఁజేసెను. రావణుఁడంత పుష్పకము దిగ్గి ఆ భవనము ప్రవేశింపఁబోఁగా నచ్చట ద్వారముకడ ప్రచండమగు నగ్నిహోత్రుని పగిది. ప్రజ్వరిల్లుచు, [illegible] యు, ఎఱ్ఱని కేత్రములు, తెల్లని మీసము, దీర్ఘ నాసికము, కొండవంటి పెదవులు, శంఖమువంటికంఠము, గడ్డము, మీసములు పెద్దపెద్దకోఱలు కలిగియున్న యొకభయంకర

—తరువాయి 11 పేజీలో




## ● రాజ్యాలు మిలిటరీవాళ్ల చేతుల్లో పడితే....
## ● కాంగ్రెస్ గట్టిపాకాన పడుతున్నది

ఇరాక్‌లో కాసిం రాజ్యానికి విరోధులైనవారి తిరుగుబాటు అణిగింది. సుడాన్‌లో జరిగిన తిరుగుబాటు విద్రోహం కాదట; క్రొత్తరకం పద్ధతులలో జరిగిన గందరగోళం మాత్రమేనట.

రాజ్యాలు మిలిటరీవాండ్ల చేతుల్లో పడిన తర్వాత, ఇటువంటి సంఘటనలు తప్పవు.

ఐతే, ఇరాక్‌లో జరిగినగొడవ నజర్ భాయికి అనుకూలంగా జరిగిందట. సుడాన్‌లో జరిగిన గొడవ కాసింభాయి ధోరణికి అనుకూలంగా జరిగినట్లుంది.

మొత్తంమీద ప. ఆసియాలో దృశ్యం చిత్రంగా మారిపోయింది. ఒకప్పుడు నజర్ విరోధవర్గం, నజర్ మిత్రబృందం అనే చీలిక ఆ రంగంలో విలసిల్లెను. అప్పుడు కృశ్చేవ్ భాయ్ నజర్ మిత్రకోటిలో చేరుండెను. స్థానికంగా వుండే కమ్యూనిస్టులను అణచినా కృశ్చేవ్ మాట్లాడలేదు. ఇదే సందనుకొని కమ్యూనిజానికి ఆ ప్రాంతంలో నామరూపాలు లేకుండా చేయవలెనని నజర్ పథకం వేసెను. ఈ విధంగా కథ ప్రబలిమించి రాగాన పడేటప్పటికి, కృశ్చేవ్ మేల్కొని, అంతటి అన్యాయం తగదుసుమా అని హెచ్చరించెను. నజరుకది నచ్చలేదు.

అది మొదలు, నజర్ బృందం, స్థానిక కమ్యూనిస్టు బృందం అనే చీలిక వచ్చింది. కృశ్చేవ్ భాయి రామాయస్వస్తి, రావణాయస్వస్తి అన్నాడు. సామ్రాజ్యవాదాన్ని విరోధించే నజర్ భాయికి సలాం, సాయం రెండూ యిస్తాం, నజర్ అధికారానికి లొంగక స్వతంత్రంగా వుండి, సంచరించేవారికీ సలాం, సాయం రెండూ యిస్తాం—అనే ధోరణిని రష్యా అవలంబించింది.

ప. ఆసియాలో ఈ విధంగా పాశ్చాత్య రాజ్యాలు, రష్యా, అరబ్ రాజ్యాలు అన్నీ పరస్పరం సంఘర్షణకు దిగివున్నవి.

ఐక్ సిద్ధాంతం ఏమైపోయింది? రష్యా ఈ రంగంలోకి రానేవచ్చింది.

అరబ్ రాజ్యాలు పరస్పరం సంఘర్షించే సమయంలో, పరోక్షంగా రష్యా ఇజ్రాయిలును బలపరుస్తున్నది. కమ్యూనిస్టు దేశాల నుంచి యూదులు తరలిపోతే ఆ దేశాలలో యూదుసమస్య నాసన ఏర్పడావుంటే, అది పోతుంది; కాగా ఇజ్రాయిల్ బలపడుతుంది. ఇజ్రాయిల్ బలపడితే, అరబ్ రాజ్యాలు పరాయివారిపై మరింత ఆధారపడక తప్పదు. ఇజ్రాయిలుకు అమెరికా—బ్రిటిష్ దేశాలు చాల సన్నిహితంగనుక, కమ్యూనిస్టు దేశాల యూదులు ఇజ్రాయిల్‌కు వచ్చినా, రష్యామీదనే అరబ్ రాజ్యాలు ఆధారపడవలసి వుంటుంది.

ఈ విధంగా ప. ఆసియా సమస్య అంతా చిక్కులు—చిక్కులైపోయి మారుతున్నది.

◆ ◆ ◆

ఇక శిఖరాగ్రాన చర్చలుతప్పవు. బెర్లిన్ మీదా, జర్మనీసమస్య విషయం, యూరప్ సంగతి అన్నీ అంతా కలని మాట్లాడుకుంటారు.

◆ ◆ ◆

కాంగ్రెస్ పార్టీ కొంచెం గట్టిపాకంలోనే పడుతున్నది. నాగపూర్ తీర్మానాలైన తరువాత, కాంగ్రెస్ పార్టీ మునుపటివలె సాగిపోజాలదని తేలిపోయింది. ఎవడా తీర్మానాలను అమలు జరపడానికి సహాయపడగలడో వాడే కాంగ్రెస్ వాడు. మిగిలినవారంతా దయచేయవచ్చు. ఇదీ ధోరణి.

ఇటువంటి ధోరణిని కాంగ్రెసుపార్టీ యిది వరకెన్నడో అవలంభించి వుండవలసింది. ఐనవారికి ఆకుల్లో - కానివారికి కంచాల్లో పెట్టి కాంగ్రెసు తన్ను, తాను నిపరీతంగా బలహీన పరుచుకున్నది. నానా గోత్రీక్షు

—తరువాత 10 వ పేజీలో



స్కాట్లండు (ఇంగ్లండు) లో జరిగిన పశువుల సంతలో మేటిగా పరిగణింపబడ్డ యీ కోడెదూడ ఖరీదు రూ. 3,54,375 లు

# హైదరాబాద్ లేఖ

★ ★ ★ మా విలేకరి ★ ★ ★

పెద్దపెద్ద కట్టడాలను, ప్రాజెక్టులనూ కొజులిని, ప్రధానమంత్రి పేటిని ఈ యుగపు దేవాలయాలన్నారు. మన ముఖ్యమంత్రి ఆరాధ్యదేవతలుకూడా ఈ ఆలయాల్లోనే వుంటారు. 1959–60 సంవత్సరపు బడ్జెటు ప్రతిపాదనలు, వివిధ పద్దులపై కేటాయింపులు, వాటిపై ఆర్థికమంత్రి, ముఖ్యమంత్రి చేసిన ప్రసంగాలు చూస్తే, వీరి భక్తి ఎంత ప్రగాఢమైనదో ప్రస్ఫుటమవుతుంది.

ఇరవైఐదు కోట్లకుమించిన పెట్టుబడి అవసరమైన ఎవురుఫ్యాక్టరీకోసం ప్రస్తుతం 25 లక్షలను కేటాయించి మన ప్రభుత్వం తనికి ఉపక్రమించింది. నాగార్జునసాగరానికి తగినంత ధనసహాయం కేంద్రాన్నుంచి రానందున నిర్మాణం పూర్తికావడంలో ఆలస్యం జరుగుతుందని ఒకవైపు భయపడుతూనే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలోనే ఇరవైఅయిదుకోట్లు అవసరమైన పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం ఆరంభించాలని ప్రయత్నిస్తున్నది. దాదాపు ముప్పయికోట్లు ఖర్చు కాగల శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టుగురించి పరిశీలన ప్రారంభించారు.

### 70 కోట్ల ఆదాయంలో వడ్డీక్రింద ఏటా 7 కోట్లు!

కేంద్రప్రభుత్వంనుంచి, ప్రజలనుంచి తీసుకున్న ఋణాలకు ఇప్పటికే ప్రభుత్వం దాదాపు ఏడుకోట్ల రూపాయలు సాలీనా వడ్డీక్రింద చెల్లిస్తున్నది. 70 కోట్ల ఆదాయంలో ఏడుకోట్లు వడ్డీక్రింద కట్టవలసివుంటే సాధారణమైన సంగతికాదు. అయినా అభివృద్ధి కార్యక్రమమంటూ జరుగుతూవుంటే ఈ విషయమై అంతగా ఆందోళన చెందవలసిందేమీ వుండకపోవచ్చును. తెన్నేటి విశ్వనాథంగారు ఆర్థికమంత్రిగా వున్నరోజుల్లో కేంద్రప్రభుత్వంనుంచి తీసుకున్న అప్పులను ఎవరు చెల్లిస్తారులే అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ వుండేవారని చెప్పుకుంటారు.

—తరువాత 10 వ పేజీలో




ఎప్పటి లాగా ఇప్పుడూ

అత్యంత అందచందాల వస్త్రాల్ని
నానా రకాలు రంగులలో
కనులకు విందుగా
స్పర్శకు మృదువుగా
లోకమంతా అలంకరించుకుంటే
ఎంత ఆమోదంగా వుంటుంది!

మంచిపాత్ గానమ స్త్రీ. ఎ. 473

మగ్గం కదిలితే
మనోహర సృష్టి
చేనేత వస్త్రాలు

ఆల్ ఇండియా హేండ్‌లూమ్ బోర్డు
DA-59/412

# నా జీవిత విశేషాలు

## **** నెల్లూరు వెంకటరామానాయుడు ****

### ఇ. దుకూరుపేట అసిస్టెంటు కరణీకం

పెద్ద పెద్ద గ్రామాలకు అసిస్టెంటు కరణాలను నియమించేట్టు ప్రభుత్వం సంకల్పించింది. ఇ. దుకూరుపేట గ్రామానికి కూడా అసిస్టెంటు కరణాన్ని నియమిస్తారన్నారు. నేను దరఖాస్తు పెట్టాను. మా తండ్రి పెద్దకాపుగా వుండి యిద్దరు పెద్దకాపులలో ఒకరిని తగ్గించినప్పుడు మా తండ్రిగారిని తగ్గించినారు గనుక అసిస్టెంటు కరణీకం నాకు యివ్వడం ధర్మమని చెప్పుకున్నాను. మా అన్నగారికి కరణీకాన్ని యిచ్చిన వేమూరు పార్థసారధిశెట్టి గారే యింకా డిప్టీకలెక్టరుగా వున్నారు. ఆయన కొంత బ్రాహ్మణేతర పక్షపాతి అని కూడా అంటారు. యెట్టకేలకు కరణీకం నాకే యిచ్చారు. 22-2-1911 తేదీన అసిస్టెంటు కరణీకం చార్జిపుచ్చుకున్నాను. పోట్లపూడిలోనే వుండి ప్రతిరోజు వస్తూ పోతుండే వాణ్ణి. పోట్లపూడికి, ఇందుకూరుపేటకు 3 మైళ్లు దూరం వుంటుంది. రోడ్డులేదు. గనిమలమీద మాగాణి మధ్యదారి. వర్షాకాలం మహానరకంగా వుండేది. కాని లేతవయస్సు కావడంవల్ల ఏమంత బాధగా వుండేదికాదు.

పెద్దకరణం పాటూరు తిక్కయ్యగారు. వీరు భారత రచయిత తిక్కన సోమయాజికి 22వ తరంవాడౌతాడు. కరణం తిక్కయ్య అమాయకుడు, మంచివాడు. పెద్ద కరణీకమంతా నేనే చేసేవాణ్ణి. తిక్కన సంతకం మాత్రం పెట్టేవాడు. ఆవూరు రేకిలా షుమారు రు. 27 వేలు. ఇందులో సివాయి జమలు, రు. 1000 లు, తీరువజాస్తి రు. 7 వేలు వుండేవి. తీరువజాస్తి అంతా కాలవవలసిందే. ఈ వూళ్లో యినాం ఖండ్రిగలెక్కువ. పాములవారి ఖండ్రిగ, బుడంవారి ఖండ్రిగ, చట్టివారి ఖండ్రిగ, రామరాజువారి ఖండ్రిగ, గోవిందవారి ఖండ్రిగ, వేమూరువారి ఖండ్రిగ మున్నగు 18 ఖండ్రిగలున్నవి. తూర్పు పడమర 5 మైళ్ల పొడవుంటుంది. పశ్చిమ సంవత్సరం 365 దినాలు పొలం కొల్లకు పొయ్యేవాణ్ణి. వుదయం అంబలితాగిపోతే యెండలో పనిచేయడానికి బాగావుండేది. పొలంకొల్లలకు నేను పోతుంటే తిక్కన్న సాయకార్యం నాతోకూడా వచ్చేవాడు. పనంతా నేను చేసిపెట్టేది.

తిక్కన్న అమాయకత్వం, మంచితనం, అసమర్థతక్రింద పరిణమించింది. కరణం అంటే లెక్కలేకుండా పోయింది. "కరణము సాగరయున్నను" అను సుమతిపద్యం సార్థకమైంది. నాకు అప్పటికి షుమారు 21 సం॥ వయస్సు. అహంభావం, తెలియనితనం, లోకజ్ఞాన శూన్యత, విద్యలేక్కువ, పెద్దల సాన్నిధ్యం లేకపోవడంతో అధికారగర్వం ఆవరించింది. కరణం ఒకడు వున్నాడనిపించాలనుకున్నాను. అందుకు సివాయి జమలు వ్రాయడం మొదలుపెట్టాను. అనుమూరు సుబ్బానాయుడుగారు తూరుపు పొలాన పొరంబోకు పాదుదల కాలువ పూర్తిగా పూడ్చేసి తన పొలంలో కలుపుకున్నారు. కొంచెం సుబ్బమ్మ పూరు ఆనుకొని ఒకప్రక్క రోడ్డులో కొంత—ఒక పశ్చిమ డొంకలో చాలాభాగం ఆక్రమించుకొని నడవడానికి దారిలేకుండా పోయింది. ఆ డొంకలోనే మరోపక్క యీశ్వర పక్కన వెంకట్రమణయ్య ఆక్రమించుకొన్నాడు. యిందుపూరమ్మ దేవస్థానపు ప్రక్క డొంకలో కొంతభాగం పాటూరు వెంకట కృష్ణయ్యగారు ఆక్రమించారు. వూళ్లో ఒక పర్ర వెంబడి పొరంబోకులో నావ బుద్దా నాయుడు 0-66 సెంట్లు ఆక్రమణ. అయితే యిందులో ఒక పొరపాటు జరిగింది. ఈ ఆక్రమణ అనాది తన పొలం అనుకొని యున్నాడు. అది ఆతని పట్టాభూమిగానే వుంటుంది. కాని రీ సర్వేలో యితని పట్టాభూమి భిన్నాన్ని దాలాదూరాన వెళ్లో మాపించారు. అది కావాలనే చేసివుంటారనుకొంటాను. ఈ పొరపాటును సైక్రావని నేను సవరించేట్టున్నా, నాకు రు. 10 లు యిచ్చేటట్లు ఏర్పాటు చేసుకొని ఆ పదిరూపాయలు రొంగ గొట్టాడు. నేనూ కూడా 0-66 సెంట్లను ఆక్రమణ వ్రాసి కూర్చున్నాను. యిట్లా పైన చెప్పిన పెద్దరైతుల ఆక్రమణలన్నీ వ్రాశాను. దీనితో అలజడి రైలుదేరింది. ఇదిగాక ఇందుకూరుపేట గ్రామంలో వీరభద్రస్వామి రెండు వీధంతా అనుమూరు సుబ్బానాయుడుగారు వెదల్పుచేసి రథం తిరిగేట్లు చేయాలని గృహస్తులకు నష్టపరిహారమిచ్చి యిండ్లు లేవతీయించి వెదల్పుచేశారు 1900 సం॥ ప్రాంతంలో. నాయుడుగారు కష్టస్థితికి రావడంతో మళ్లీ ఆ స్థలాలన్నీ వీధికి రెండుప్రక్కలా కొత్తవారు కొద్దికొద్దిగా ప్రారంభించి బాగా ఆక్రమించుకొని వీధి సన్నం చేశారు. అట్లే బజారువీధిలోకూడా ఆక్రమించుకొని వీధి సన్నంచేశారు. యివన్నీ కూడా సివాయి జమలు వ్రాశాను. దీనితో గ్రామంలోను, పెద్ద రైతులలోను యెక్కువ అలజడి రైలుదేరింది. కాని నేను పేదవాళ్లజోలికి పోలేదు. అంతా పెద్దరైతులే. వ్రాసిన సివాయి జమలన్నీ ప్రజాక్షేమానికి సంబంధించిన చెరువుల్లో, డొంకలు, కాల్వలు, గ్రామంలోని వీధులకు సంబంధించినవే. యిందువల్ల పల్లెలకు లాభించినవి. కాని నావుద్దేశం కరణం వున్నాడు అని అనిపిస్తామనేగాని, ప్రజలకు మేలుచేస్తామని తెలిసి, అనుకొని చేసిందిగాదు. దాని పర్యవసానం మాత్రం ప్రజాక్షేమమే అయింది.

నా పుట్టిన వూరైన కొత్తూరులో పార్టీలుండి, నేను ఒక పార్టీకి సంబంధించి వున్నా, ఏ పార్టీవారి సివాయిజమలూ వ్రాయలేదు. అయితే కొలతలు మాత్రం చేసిపెట్టియున్నాను. ఇంతలో గ్రామమునసబ్ గునపాటి వోబుల్‌రెడ్డి కుమారుడు బాలకృష్ణారెడ్డి నామీద అర్జీలు పెట్టాడు. కొత్తూరులో నా పార్టీకి సంబంధించినవారి సివాయి జమలు దాచిపెట్టానని వ్రాశాడు. నిజానికి నా పార్టీవారి సివాయిజమలు కొద్దిపాటివి. తీసికొస్తే పొయ్యేవి. అతని పార్టీవారివి శాశ్వతనష్టాన్ని కలిగించేవి. నా పార్టీవారి సివాయిజమలు ఆరేవి ఒకటి రెండు సెంట్లు వరిపాగు. అవి అప్పుడే తీసించితిని. వారిపక్షానివి అట్లాగాదు. గునపాటి యానాదిరెడ్డిగారి పూలతోట (వారి నివాసమే అదిలేండి) కొంచెం మించుమించు పనాటికి సివాయి జమక్రిందకు చేరింది. దాన్ని వ్రాశాను. కాని ఆయన కలుపుకొని వుపయోగించి ఏ పదిపదిహేను సంవత్సరాలో క్రమబద్ధి చేసేగాని ఆ భాగం పట్టాకు తెమ్మలేక పోయినాడు. యానాదిరెడ్డిగారు యెదటి పక్షంవారైనా నాకు గురుపూజ్యులు. కాని ఇందులో నా తప్పేమిలేదు. తన అన్నకుమారుడు పెట్టిన అర్జీవల్లనే యిది వ్రాయవలసి వచ్చింది.

(సశేషము.)

---

★ **పల్లెలు** ★

## ఏమిటీ బస్సుల ఘోష?

రాత్రి తొమ్మిదైంది. నెల్లూరు నార్త్ బస్టాండు నిర్మానుష్యంగా వుంది. పండ్లకొట్లవారు పారేసిన కుళ్ళిన పండ్లు, కాయలు పీక్కుతినే పందులు; వాహ్యాళికివచ్చిన గాడిదలు; చెత్త, మురికితో దుర్గంధభూయిష్టంగావున్న ప్రయాణీకుల షెడ్డులో నిద్రలేక, లేవలేక మౌనంగా పడివున్న నిర్భాగ్యులు; భూమి వరకు వెల్తురుచేరని మునిసిపాల్టీవారి గుడ్డి దీపాలు తప్ప మరేమీ కనపించలేదు. ఏదో వినబడీ వినబడని అలికిడిమాత్రం దూరంగా చెవులబడుతున్నది.

తిన్నగా బస్టాండులో తూర్పువైపుకు నడిచాను. తూర్పుగేటుకు నూటిగా దక్షిణంగా, యిటీవల నలుగురు ప్రయాణీకుల రక్తంతో తడిసిన ప్రదేశంలో రెండు బస్సులు అక్కచెల్లెళ్లలాగా ప్రక్కప్రక్కన నిల్చొని చెవులు కొరుక్కొంటున్నట్లు కనబడింది. అందులోని ప్రయాణీకులు — ఆకలికి ఆగలేని ఏడ్చేపిల్లలు; కసురుకునే తల్లుల గోలకప్పు. విసుగు చేతనో, నిద్రాదేవత ఆవేశించినందువల్లనో నిశ్శబ్దంగా సీట్లలో ఒరిగబడివున్నట్లు మసక మసకగా వున్న ఆ బస్సుల లైట్లనుండి చూడగలిగాను.

ఆ బస్సుల గుసగుసలు వినాలనే కుతూహలం కలిగింది. దగ్గరకుపోయాను. పెద్ద బస్సు చిన్నబస్సుతో అంటున్నది — "మన రాత ఎప్పుడూ యింతేనా? ఒక్కనాడూ ఆరోగ్యంగావుండే అదృష్టంలేదు. సకాలానికి బయలుదేరుతామన్న ఆశలేదు. ఒకవేళ బయలుదేరినా గమ్యస్థానం చేరుతామనే నమ్మకం అంతకుమునుపేలేదు. ప్రయాణీకులచేత చీవాట్లు; డ్రైవర్లచేత మొత్తి పోట్లు; వచ్చే పోయేవారిచేత పరిహాసాలు — మన బ్రతుకు నగుబాట్లపాలైపోయింది. మనయోగక్షేమాలను విచారించవలసిన యజమాని మనం యింత అపఖ్యాతి పాలౌతుంటే, మనం యింత లేవలేనిస్థితిలో వుంటే చూస్తూ వూరుకోవడం ఏమైనాబాగున్నదా? వక్కపొడుమీదదృష్టి వుండే పెద్దాయనపరే మిన్నకున్నారుపో, ఆ యువకులైన అన్నదమ్ములైన మనల్నుకూర్చి పట్టించుకోకూడదూ? పోనీ కనీసం ఆరునెలల కొకపర్యాయమైనా మన దేహస్థితిని ఆ అధికార్లు పూర్తిగా పరీక్షించి, సరైన చికిత్స చేయిస్తున్నారా? అందరూ మనలను నిరాదరించేవారే. ప్రయాణీకులకే ఎంతో మేలు!

—కొనవ 9-వ పేజీలో

ఇది మీకు మంచి తరుణము

★ ★ ★ ★

* మీ గృహము రిపేరు చేసికొనుటకు
* మీ కర్మాగారములు నిర్మించుకొనుటకు - రిపేరుచేసికొనుటకు
* మీరు క్రొత్తయిల్లు నిర్మించుకొనుటకు

ఎ. సి. సి. సిమెంటు

మీకు కావలసినంత
యీ క్రిందివారివద్ద దొరకగలదు:

వాకిచర్ల వీరయ్య శ్రేష్ఠి

ఎ. సి. సి. సిమెంటు స్టాకిస్టు.

* * * *

బజారువీధి—గూడూరు ★ కొత్తపాలెం—బుచ్చి.

ఈవారంలో ఆంధ్రశాసనసభ * * *

# మన వ్యవసాయ విధానం చైనా కమ్యూనిస్టుపార్టీ రూపొందించిన అష్టసూత్ర కార్యక్రమంతో పోలివుండగలదట - శ్రీ కళా.

## సహకారవ్యవసాయంపై తర్జనభర్జన: రైతునుపూర్తిగాగొరగాలని కూర్మయ్య

ఈవారంకూడ శాసనసభ చర్చఅంతా బడ్జెట్‌లోని వివిధ పద్దులమీదనే జరిగింది. వాటిలో స్థానిక స్వపరిపాలన, రెవిన్యూ, ఎక్సైజు, వ్యవసాయం, అమ్మకంపన్ను, విద్య వగైరాపద్దులు ముఖ్యమైనవి. అందులో స్థానిక స్వపరిపాలన పద్దుపై చర్చ సందర్భంలో సభలో వాగ్వివాదం, కొంతరభస జరిగినవి. రెవిన్యూ పద్దుపై చర్చలో, సహకార వ్యవసాయం గురించి శాసనసభ్యుడు శ్రీ దివి కొండయ్య, రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటావుగారల మధ్య వాగ్వివాదం జరిగింది. కడకు యిదే సమస్యపై శ్రీ కొండయ్యగారు రాజీనామా యివ్వడంకూడ జరిగింది. ఇక ఎక్సైజుపద్దు చర్చలు మరీ రసవత్తరంగా వుండినవి. కొందరు మంత్రులు, సభ్యులు మధుసేవనం చేస్తున్నారని శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డిగారు చేసిన తీవ్రమైన ఆరోపణ, శాసనసభలో కల్లోలం రేపింది. ఈ వారం శాసనసభ చర్చల్లో వాగ్వివాదాలకు, తీవ్ర ఆరోపణలకు ముఖ్యంగా నెల్లూరు శాసన సభ్యులే కారకులుగావడం గమనార్హమైన విషయం.

### సభలో రభస

స్థానిక స్వపరిపాలన శాఖపద్దుపై చర్చలకు మంత్రి సంజీవయ్య సమాధానమిస్తున్న సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి తాను ఉపన్యసిస్తున్నసభపై కాంగ్రెసువాదులు రాళ్లురువ్వారని ఆరోపణచేయగా, "నీవునేర్పిన విద్యయే నీరజాక్ష" అని మంత్రి సంజీవయ్య సమాధానమిస్తూ; ఈ ఆరోపణలను రుజువుచేయమని సవాల్ చేశారు. అంతట ముఖ్యమంత్రి జోక్యంకల్పించుకొని సభలో ఉద్రిక్తవాతావరణాన్ని కల్గించవద్దనివిజ్ఞప్తి చేసినా సభ్యులు వినిపించుకోలేదు. ముందు మీ మంత్రిగారికే ఆ సలహాయివ్వమని శ్రీ నారాయణరెడ్డి అన్నారు. మంత్రిగారి సమాధానం, ప్రతిపక్షాల సభలపై రాళ్ళురువ్వవలసిందిగా ప్రోత్సహించినట్లుగావుందనీ, వారలాఅనడం సబబేనా అని అనేకమంది ప్రతిపక్షసభ్యులు ప్రశ్నించారు. దీనిపై రూలింగ్ యివ్వమని శ్రీ కందుల ఓబుల రెడ్డిగారు స్పీకరును కోరారు. తనమంత్రికి సలహాయిచ్చేవిషయం తనకు తెలుసుననీ, ప్రతిపక్ష నాయకుడు ఆ మాట అన్నాడు కాబట్టి తానట్టి సలహా యివ్వనని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రతిపక్షాల ఆరోపణలకు మంత్రి సమాధానం చెప్తున్నారు కాబట్టి యిందులో సందర్భరహితం ఏమీలేదని స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు రూలింగ్ యిచ్చారు.

### సహకార వ్యవసాయంపై తర్జనభర్జనలు

రెవిన్యూ పద్దుపై మాట్లాడుతూ శ్రీ దివి కొండయ్యచౌదరిగారు, సహకార వ్యవసాయాన్ని వ్యతిరేకించారు. ప్రజల అభిమతాన్ని పొందకుండా కాంగ్రెసు ప్రభుత్వం సహకార వ్యవసాయాన్ని ప్రవేశ పెట్టడం సమంజసంగా లేదన్నారు. ఈ విధానం రైతులకు హానికరం గాబట్టి కాంగ్రెసుపార్టీసభ్యత్వానికి తాను రాజీనామా యిస్తున్నానని శ్రీ కొండయ్యగారు చెప్పారు. పార్టీ నాయకునికి ఒక సుదీర్ఘమైన లేఖకూడా వ్రాశారు. శ్రీ కొండయ్యగారికి ప్రతిపక్షంలో స్థానం స్పీకర్ ప్రత్యేకిస్తున్న సందర్భంలో, ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సహకార వ్యవసాయ ప్రవేశానికి వ్యతిరేకంగా శ్రీ కొండయ్య కాంగ్రెసుకు రాజీనామా యిస్తున్నట్లయితే, వారు ప్రతిపక్షంలో వుండడమే సముచితంగా వుండగలదని నర్మోక్తి విసరారు. సహకార వ్యవసాయం ప్రవేశపెట్టడానికి

### ఒక సమీక్ష

ముందు కాంగ్రెసుపార్టీ ప్రజలఆమోదాన్ని పొందలేదని దివి కొండయ్యగారనడం సరికాదని రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు గారన్నారు. 1946, 1952 కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికల్లో సహకార వ్యవసాయం గురించి ప్రస్తావించబడివుందనీ; భూమిపై మధ్యదళారీలను తొలగించుటకు సహకార వ్యవసాయ సంఘాలుపకరిస్తవని కాంగ్రెసు ఆర్థిక సమస్యల సలహా సంఘం సూచించి వుందనీ; "భూమిఅంతా గోపాలుని (దేవుని)దే" అని, ఉత్పత్తి సాధనాలన్నీ సమష్టియాజమాన్యంలో వుండాలని గాంధీజీ ఉద్ఘాటించి వున్నారని మంత్రి శ్రీ కళా వెంకటరావు సమాధానం యిచ్చారు. నాగపూర్ కాంగ్రెసు తీర్మానాన్ని వివరిస్తూ, సామూహిక వ్యవసాయం స్వచ్ఛందంగా జరుగుతుందని ప్రధాని శ్రీ నెహ్రూగారుకూడ వివరించివున్నారనీ; మనప్రభుత్వ వ్యవసాయవిధానం దాదాపు చైనాకమ్యూనిస్టుపార్టీ రూపొందించిన అష్టసూత్రి వ్యవసాయిక కార్యక్రమాన్ని పోలివున్నదన్నారు శ్రీ వెంకట్రావుగారు.

### మంత్రులు త్రాగుతున్నారని తీవ్రమైన ఆరోపణ

ఎక్సైజు పద్దు చర్చ సందర్భంలో కాకోలు, కొందరు మంత్రులు, శాసన సభ్యులు మద్యం సేవిస్తున్నారని శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి తీవ్రమైన ఆరోపణ చేయడంతో, శాసనసభలోమళ్లీ వాగ్వివాదం చెలరేగింది. దీనిపై రెవిన్యూ మంత్రి జోక్యం కల్పించుకొని, సర్వసాధారణంగా ప్రజలు త్రాగుతున్నారనడం ఉచితమే కాని, మంత్రులుకూడ త్రాగుతున్నారనడం తీవ్రమైన ఆరోపణ అన్నారు. అంతట శ్రీ రామకృష్ణారెడ్డిగారు తన ఆరోపణలో వాస్తవం వుందని నిలబెట్టారు. శాసనసభ్యుని హోదాలో ఈ విషయం యిక్కడ చెప్పే

—కొరవ 8 వ పేజీలో

శాసనసభలో ★★★★

## నెల్లూరుసభ్యుల ప్రసంగాలు

### బెజవాడ పాపిరెడ్డి

కౌన్సిల్‌లో బడ్జెట్ పద్దులపైన సాధారణ చర్చల సందర్భంలో మాట్లాడుతూ, సోమశిల ప్రాజెక్టును నిర్మించవలసిందిగా శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారు కోరారు. ఎలక్షన్ ప్రచార పర్యటన సందర్భంలో మంత్రులు ఉన్నతోద్యోగులను వెంటబెట్టుకొని రావడాన్ని శ్రీ పాపిరెడ్డిగారు విమర్శించారు. అందువల్ల పాలకవర్గ పార్టీకి అనుకూలంగా ఓటర్లను త్రిప్పుకోడానికి సహాయపడగలదన్నారు.

### బత్తిన రామకృష్ణారెడ్డి

బడ్జెట్ చర్చల సందర్భంలో రెవిన్యూ పద్దుపై మాట్లాడుతూ, నేడు ఆంధ్రప్రదేశ్‌లో "మంత్రపరిపాలన" సాగుతున్నదనీ, దీనిని పార్టీపాలన అనడానికి వీల్లేదని శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డిగారు ఆరోపించారు. మంత్రులు ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారనీ, తేనీటివిందులకుహాజరుకావడం, ఏవోకొన్ని భవనాలకు ప్రారంభోత్సవాలు గావించడం మినహా, ప్రజల కష్టనిష్ఠూరాలను తొలగించడానికి మంత్రులు చేసిందేమీ లేదన్నారు.

మద్యపాన నిషేధం ఒక ఎగతాళి వ్యవహారంగా పరిణమించిందనీ, పోలీసువారిని లంచాలతో మేపడానికితప్ప ఇతరత్రా ఏ కారణంవల్లకూడ ప్రొహిబిషను కొనసాగించడానికి కారణం కనుపించదని చెప్పారు. కొందరు మంత్రులు, శాసనసభ్యులుకూడ మద్యం సేవిస్తున్నారని తీవ్రమైన ఆరోపణ చేశారు. (దీనిని స్పీకరు అసెంబ్లీ రికార్డుల నుండి తొలగించి వేశారు.)

### దివి కొండయ్యచౌదరి

రెవిన్యూపద్దుపై మాట్లాడుతూ, పూర్వపు [illegible] రైతులు, ప్రస్తుతం [illegible] గుత్తకు పుచ్చుకున్నారనీ; ప్రభుత్వం [illegible] ప్రాంతాలను స్వాధీనం చేసుకొని [illegible] రైతులకిచ్చివేయాలి [illegible] అనేక కష్టనష్టాలకు

గురయ్యారనీ శ్రీ దివి కొండయ్యగారు చెప్పారు.

సహకార వ్యవసాయమును శ్రీ కొండయ్యగారు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, యీవిధానంవల్ల రైతులకు ఎక్కువహాని జరుగగలదన్నారు. రష్యాలోవలె సమష్టిక్షేత్రాలను ఏర్పాటుచేయడం ప్రభుత్వ ఉద్దేశ్యమైతే, ఆ విషయం వారు ఖచ్చితంగా ప్రకటించ

—కొరవ 9 వ పేజీలో

THE CANARA BANKING CORPORATION LIMITED.

కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

వారితో బ్యాంకి వ్యాపారముచేయుటకు అన్నివేళలూ మంచివేళలే.

సంతోషపూర్వకముగా మీ సేవజేయు బ్యాంకును యీనాడేరండి. రూ. 10/-ల ప్రారంభ డిపాజిటుతో మీఖాతాను ప్రారంభించమని మమ్ములనడగండి.

ఆంధ్రప్రదేశ్‌లో మా బ్రాంచీలు :

నెల్లూరు - కడప - సికిందరాబాదు - హైదరాబాదు - ఆదోని - రాయదుర్గం - చిత్తూరు - ప్రొద్దటూరు.

స్థాపితము: 1906. హెడ్డాఫీసు: ఉడిపి, సౌత్ ఇండియా.

కాకర్ల కామాక్షయ్యగారి [illegible]

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, రుధ్రివాతం, చర్మం, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధముమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాతస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి - నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 రు.

బ్రాంచి:- 7, సాంబమూర్తివీధి [illegible] - కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరకును

## పెండ్లికట్నం రూ. 25

కోవూరు తా॥ పాట్లపల్లి, శ్రీ యారబోలు సుబ్బరామరెడ్డి గారి కావమరది వ్యక్తీయ అవధానుల కృష్ణారెడ్డి గారి పుత్రిక ఆయుష్మతి వెంకట శేషమ్మకు; అల్లూరు శ్రీ యారబోలు రామరెడ్డిగారి పుత్రుడు ఆయుష్మంతుడు రామకృష్ణారెడ్డి బి. ఏ., బి. ఎల్., గారికి 13 తేదీ నెల్లూరు పురమందిరమున జరిగిన వివాహ సందర్భంలో, శ్రీ సుబ్బరామరెడ్డిగారు రూ. 25/-లు విరాళమివ్వ హాజరుపడినందుకు కృతజ్ఞులము.

వధూవరులకు సర్వేశ్వరుడు సర్వశుభములు చేకూర్చుగాక! —సం. జ. రై.

జమీన్‌రైతు

శ్రీ విలంబి, ఫాల్గుణ శుద్ధ దశమి
20-3-1959 - శుక్రవారం

## పంజాబు సత్యాగ్రహం

ఇది సత్యాగ్రహంగాదు, తెలంగాణాలో యిదివరకు జరిగిన దానివలె, కమ్యూనిస్టుల సాయుధ తిరుగుబాటా అనిపిస్తున్నది.

కేవలం రైతు శ్రేయస్సుకై నిర్మింపబడిన ఒక పెద్ద ప్రాజెక్టు వ్యయంలో కొంత భాగాన్ని అభివృద్ధిపన్ను రూపంలో, కదేళ్ల వాయిదాలలో, చెల్లించమని ప్రభుత్వం ప్రార్థించినా, దానిని ధిక్కరించడము, తుపాకులతో ఎదుర్కొనడమా?

ఈ అరాజకాన్ని కమ్యూనిస్టుపార్టీకీలుబొమ్మ సంస్థయైన పంజాబు రైతుసంఘం ప్రేరేపించింది. ఇప్పటికి పన్నెండు వేలమంది అరెస్టయ్యారు. ఇందులో రైతులసేవారు చేరడంలేదు. దీనిని ప్రోత్సహించడంలేదు. ఒక గ్రామంలో అరెస్టుఅయిన 2400 మందిలో అభివృద్ధిపన్ను చెల్లించవలసినవారు 125 మందే నంటే యిది ఎంతమాత్రం రైతులకు సంబంధించిన వుద్యమమో వూహించుకోవచ్చును.

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ దీనినిశాంతియుత పోరాటమంటారు. కాని పెరూస్పూర్ అజేగావమంలో రక్షణకు పోయిన పోలీసులపై తుపాకులుప్రయోగించబడినవంటే, ఆ వుద్యమ స్వభావ స్వరూపములను గమనించవచ్చును.

ప్రాజెక్టు వసతిక్రింద అభివృద్ధిపన్ను ఒక్క పంజాబులోనే విధించబడడం లేదు. పాత చెరువు బాగుచేసినా ఆ వ్యయంలో కొంత భాగాన్ని రైతు సంతోషంగాభరిస్తున్నాడు. అది వారి ధర్మంగూడా. అలాంటప్పుడు కంజాలులో మాత్రం వ్యతిరేకోద్యమం లేవదీశారంటే, అది రాజకీయమైనదిగా భావించవలసి వుంటుంది. పంజాబు ప్రభుత్వం యీ విషయంలో ఎంతో సమంజసంగా వ్యవహరించింది.

ఇప్పటికైనా కమ్యూనిస్టులు తమ అరాజకాన్యాలను కట్టిపెట్టి, సంప్రదింపులద్వారా పరిష్కారానికి పూనుకోవడం వుత్తమంగా వుంటుంది. కమ్యూనిస్టుల ఇలాంటి చేష్టలకు తలవగ్గకు రేపటికే ప్రభుత్వమే జిల్లాలేవు! కాబట్టి ఇలాంటి సమస్యల విషయంలో బల ప్రయోగ మార్గాన్ని గాక, సామరస్య విధానాన్ని చేపట్టవలసిందిగా కమ్యూనిస్టుపార్టీని కోరుతున్నాము.

## నెల్లూరు ముచ్చట్లు

(7 వ పేజీ తరువాయి)

జననుగాలేదు. ప్రస్తుతాలుగారు పునరాలోచిస్తే బాగుంటుంది.

### పురిటిహత్యకేసు-6 నెలలుశిక్ష

18-12-58 తేదీ పురిటిలో యూకలిరి పురపక్షి కాళ్లతో కొట్టి చంపాడని ఆడిపూడి వెంకటసుబ్బయ్యపై మోపబడిన నేరాన్ని, ఆడిషనల్ సెషన్సుజడ్జి శ్రీ జి. రామయ్య చౌదరిగారు విచారించి, ముద్దాయి వుద్దేశ్యపూర్వకంగా హత్య చేయలేదని అభిప్రాయపడుతూ వెంకటసుబ్బయ్యకు ఆరు నెలల శిక్ష విధించారు.

### ఇస్మాయిలు కేసు

మాజీకలెక్టరు మొహిబుల్లా పక్షంగా - 'నెల్లూరున్యూస్' సంపాదకుడు శ్రీ ఇస్మాయిల్ పై ప్రభుత్వం పెట్టిన పరువునష్టం కేసు విచారణ, 17 తేదీ శ్రీ రామయ్యచౌదరిగారి కోర్టులో ప్రారంభమైంది. కలెక్టరాఫీసు సి. సెక్షన్ పెద్దగుమాస్తా శ్రీ కె. రామచంద్రరావుగారు ప్రాసిక్యూషన్ సాక్షిగా విచారింపబడ్డారు.

మొహిబుల్లా, మోపూరు రామరెడ్డిగారలు విచారింపబడవలసి యున్నది. కేసు తిరుగా ఏప్రెల్ 6 తేదీకి వాయిదా వేయబడింది.

### రైలుక్రింద పోలీస్ కాల్పుల బాధితుని ఆత్మహత్య

డిసెంబరులో గోలి శంకరయ్య నిరాహారదీక్ష సందర్భంలో జరిగిన పోలీస్ కాల్పులలో గాయపడిన అరవ నరసింహం 12 తేదీ రైలు క్రిందబడిఆత్మహత్యచేసుకున్నాడట. పాపం! తుపాకి కాల్పులప్పటినుండి అతనికి మతిభ్రమణమట. ఇతని వయస్సు 30, అవివాహితుడు.

### ధాన్యం రవాణా

సెంట్రల్ ప్రొక్యూరుమెంటు వుద్యోగులు నెల్లూరులో మకాంవేసి బియ్యం సేకరిస్తున్నారు. మిల్లర్లు యిప్పటిదాకా దాదాపు 800 టన్నుల కొత్తబియ్యం కేంద్ర ప్రభుత్వానికిచ్చినట్లుంది. లాభంలేనిశెట్టి వరదబోతాడా?

మద్రాసుకుగూడా పాతబియ్యం ప్రభుత్వ చేటు పరిహారం చేసిన బిల్లులతో మామూలుగా రవాణా అవుతున్నవట. ప్రత్యక్ష అనుభవం లేకుండా చేయబడే ఆహార నిర్బంధ చట్టాలు యింత చక్కగా అమలు జరుగుతవి!

వరంగల్లుకి మాత్రం కలకత్తాకు రవాణా లేసి, మనజిల్లాలో ప్రొక్యూర్ చేసే బియ్యాన్ని హైదరాబాదులో నిల్వచేస్తున్నారట. వీటిలో కొంతభాగమైనా నెల్లూరులోవుంచి, అక్టోబరు, నవంబరు, డిసెంబరు గడ్డురోజులలో చౌకదుకాణాల ద్వారా తక్కువధరకు అమ్మించడం అవసరంగదా! ఈ విషయంలో ప్రభుత్వానికి వ్రాసి ఆ ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టరుగారిని కోరుతున్నాము.

### 31-వ దఫా రక్తదానం

మన యస్. వి. నరసింహరావుగారు 31-వ పర్యాయం 9 తేదీ రక్తదానం చేసివచ్చారు. నేటి స్వార్థకలుషిత వాతావరణంలో, నరసింహరావులాంటివారి ఆనుకమత్యాగం యువకులకు ఎంతైనా ఆదర్శప్రాయమైనది. నరసింహరావుగారు యిక రక్తం దానంచేయడం న్యాయంకాదు. తన కాలాన్ని రక్తదాన ప్రచారాని కుపయోగించడం బాగుంటుంది.

నెల్లూరు బ్లడ్ బ్యాంకు ప్రారంభోత్సవ సందర్భంలో, కొటక్ కల్యాణవారు, యీ రక్తదాతను సన్మానించవలసినదిగా కోరుకుంటే బాగుంటుంది. ఎంతో అభినందించదగిన విషయం.

## అధికారవర్గం

నెల్లూరు ఆర్.డి.ఓ. శ్రీ కు.శేకీ, డిప్యూటీ డెవలెప్‌మెంటు కమీషనరుగా వ్యక్తులమైన హైదరాబాదుకు మార్చబడ్డారు. వారి స్థానంలో యింకా ఎవ్వరినీ నియమించలేదు.

కు శేకీ పెద్దమనిషిగా అందరి అభిమానాన్ని పొందిన అధికారి.

* * *

హుజూరు సిరస్తదారుగా, ఏప్రిల్ 1 తేదీనుండి సెలవులోపోయే నారాయణరావుగారికి బదులు, కోవూరు తాసిల్దారు శ్రీ బి. లక్ష్మీనారాయణగారిని నియమించారట. లక్ష్మీనారాయణగారిపాలన గోహిణీకార్తె ఎండవలె చల్లగావుంటుంది.

లక్ష్మీనారాయణ గారి బదులు సెలవులో వున్న జి. సుబ్రహ్మణ్యంగారు కోవూరు తాసిల్దారుగా నియమింపబడ్డారట.

### జార్జి మరణం

మతిభ్రమణానికిముందు యముడికి శివునికి గూడా వెరువని పబ్లిక్ ప్రాసిక్యూటరుగా తన వుద్యోగ ధర్మాన్ని నెరవేర్చిన శ్రీ జార్జి జబ్బుగావుంటూ, మదనపల్లి హాస్పిటల్లో 13 తేది మరణించాడట. వారి కుటుంబానికి మా సానుభూతి.

### అమెరికాలో శివరామరెడ్డి పరిశోధనకృషి

అమెరికాలో పాడి పరిశ్రమ విజ్ఞాన శాస్త్రంలో యం. యస్. డిగ్రీ కోర్సు అభ్యసిస్తున్న, నెల్లూరు వాస్తవ్యుడు శ్రీ బండారు శివరాంరెడ్డిగారు, తాను విద్యనభ్యసిస్తున్న విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని పాడిపరిశ్రమ శాస్త్రీయ శాఖకు చెందిన ఆచార్య యన్. యఫ్. కోలోవస్ (Prof. N. F. Colovos)తో కలసి, పాడి ఆవు ఆహారంలో ఎంతవరకు యూరియా ఉపయోగించ సాధ్యం కాగలదో పరిశోధన సాగిస్తున్నారట.

### నెల్లూరులో ఆదివాసి సభ

మే మాసంలో నెల్లూరులో జరుగనున్న ఆదివాసుల మహాసభకు ప్రారంభోత్సవం జరపవలసిందిగా, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు, హోం మంత్రి శ్రీ పంత్ ను స్వయంగా ఆహ్వానించారని, వారు అంగీకరించారని తెలుస్తున్నది.

రాఘవయ్యగారు ఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్, శ్రీ ధేబర్, మంత్రి దతార్ గార్లను కలసుకొని ఆదివాసులు, యానాదులవిషయం సంప్రదింపులు జరిపారట.

## మహాకవీయ జయంతి

సాహిత్య సాంస్కృతిక రంగాలలో నెల్లూరులో ఎన్నదగిన సేవచేస్తున్న మాళవీయ సాహిత్యమండలి వారు శ్రీ మాళవీయ జయంతి మహోత్సవాన్ని జరిపారు 11 తేదీ. జిల్లాజడ్జి శ్రీ సి. అనంతనారాయణయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ తూమాటి శివరామయ్యశర్మగారు మండలి రెండవ బులిటిన్ను ప్రకాశపరుస్తూ, మండలి సాహిత్యకృషిని ప్రశంసించిరి. ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతుల సమ్మేళనమునకు శ్రీ మాళవీయ ప్రాతినిధ్యం వహించారని, సంస్కృతభాషను అభిమానించవలెనని వారి సందేశమని వక్తలు వుద్ఘాటించిరి. కార్యదర్శి రాఘవేంద్రరావు, కె. ఆర్. కె. శర్మ శ్రీ బుర్రా రామకృష్ణగారు ప్రభృతులు పంపిన సందేశములను చదివిరి. అధ్యక్షులు శ్రీ రామశర్మగారు మండలి కృషిని వివరించిరి.

### దొంగనాణెముల కేసు

కాకుపల్లి తూడల సుందరరామరెడ్డి దొంగ నాణెముల కేసు సెషన్సు విచారణకు పంపబడి, 3-4-59 తేదీకి వాయిదా వేయబడినట్లు తెలుస్తున్నది.

### బజారు ధరలు

| | | | |
|---|---|---|---|
| పాతమొలగొలుకులు | పుట్టి 1.కి | | 305-0-0 |
| కొత్తవి | ,, | ,, | 312-0-0 |
| క్రొత్త జి. బి. 24 | | ,, | 310-0-0 |
| పాత మొ॥ బియ్యం 160 | పా॥బస్తా | | 53-0-0 |
| కొత్త మొ॥ బియ్యం | | ,, | 41-8-0 |

### కోడె పోయింది

షుమారు 3 మూళ్ళ యెత్తు, వచ్చీరాని కొమ్ములు, ఒక పన్ను వూడింది. గోధుమ పుల్లరి రంగు, షుమారు రూ 600లు విలువగల కోడె. 17-3-59 తేది రాత్రి యింటివద్ద పశువుల కొట్టామునుండి తప్పించుకున్నది. పోలిక తెలిపిన వారికి రు 50-లు బహుమానము యివ్వగలము.

తమ్మినేని రాఘవులునాయుడు,
పుల్లనీళ్లపల్లె, పెళ్లేరు మజరా, పెరుమాళ్ళపాడు పోస్టు, ఆత్మకూరు తా॥ నెల్లూరుజిల్లా.

పిఠాపురం శర్మగారి
**తేలుమందు** (రిజిష్టర్డు)
15 నిమిషములలో గుణము -
24 బిళ్లల సీసా రూ. 1-50. ఖర్చులు వేరు.
తేలుమందు డిపో - తణుకు
పశ్చిమగోదావరిజిల్లా

వస్తున్నది * * * * * * * *

నల్లపరెడ్డి బ్రదర్స్ సమర్పించు

# పెద్దకోడలు (తెలుగు)

(A JUBILEE PRODUCTION)

—: తారాగణం :—

సూర్యకళ - ప్రమీల - పండరీబాయి - రీటా - యస్. వి. రంగారావు - టి. ఆర్. రామచంద్రన్ - బాలాజీ తదితరులు

దుర్వ్యసనాలకు లోనైన తన ఇంటి మగవారిని చక్కదిద్దుకున్న "పెద్దకోడలి" కథ. ఈ చిత్రం విడుదలకై నిరీక్షించండి.

డైరెక్షన్:- యోగానంద్.

మాటలు-పాటలు:- నారపరెడ్డి రామిరెడ్డి.

# నెల్లూరు నలుచెఱగుల్లో

విమర్శకుడు

## డాక్టరు గోపాలరెడ్డి

కేంద్ర మంత్రి డాక్టరు గోపాలరెడ్డి గారి 24, 25 తేదీల కార్యక్రమ వివరం—

24—3—59

ఉ. 4.22 గం. మెయిల్లో గూడూరు లో దిగుదురు.

9.00 గం. కోట్రెపాలెం. పెనుబోలు సుబ్బారెడ్డి సంస్మృత్యర్థం పారశాల నూతన భవన ప్రవేశోత్సవం.

మ. 3.00 గం. నెల్లూరు.

3.30 గం. వ్యవసాయ ప్రదర్శనం ప్రారంభోత్సవం.

సా. 4.30 గం. పెద్దాస్పత్రిలో రోటరీవారి బ్లడ్ బ్యాంకు ప్రారంభోత్సవం.

5.15 గం. జక్కా బలరామిరెడ్డిగారి తేనీటివిందు.

6.00 గం. శుయాముపత్రిలో జక్కా వెంకటశేషమ్మ గారి పిల్లల వార్డుకు ప్రారంభోత్సవం. ఆమె చిత్రపటాన్ని ఆవిష్కరింతురు. బ్లడ్ బ్యాంకుకు శంకుస్థాపన చేయుదురు.

రాత్రికి బహుశా బుచ్చిరెడ్డిపాళెం పోవచ్చును.

25—3—59

ఉ. 9.00 గం. ముదివర్తిలో శ్రీ దేవిరెడ్డి రమణారెడ్డి వైద్యాలయ నూతనభవన ప్రవేశోత్సవం. తిర్వాత నెల్లూరు.

11.38 గం. ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు.

## పంచాయతీ ఎన్నికలు

పంచాయితీల మూడేండ్ల కాలపరిమితి ఒక్కటొక్కటే దగ్గరపడుతున్నవి. ఏప్రిల్ మొదలు సెప్టెంబరు నెలాఖరువరకు మాజిల్లాలోని అన్ని పంచాయితీల ఎన్నికల కార్యక్రమం రూపొందించబడి. స్థానికసంస్థల యిన్‌స్పెక్టర్ జనరల్ ఆమోదంకోసం పంపబడినట్లు తెలుస్తున్నది.

నెల్లూరుజిల్లాలో పంచాయితీల ఎన్నికల కార్యక్రమం వెంకటగిరి మేజర్ పంచాయితీ ఎలక్షనుతో ప్రారంభమవుతుంది. ఏప్రిల్ మొదటివారంనుండి ఎన్నికలు జరుగుతవట. వెంకటగిరి పంచాయితీ ఎన్నిక రహస్య బాలెట్ ద్వారా ఏప్రిల్ 7 తేది జరుగుతుంది.

ఈసారి ఏర్పాటుకాబడే పంచాయితీలు, మన సాంఘిక జీవనంలో అత్యంత ప్రాముఖ్యత వహించబోతున్నవి. మూడేండ్లనుండి ఐదేండ్లవరకు పంచాయితీల కాలపరిమితి పొడిగించబడడం అంతముఖ్యమైన విషయం కాదుగాని, పరిపాలనాధికార వికేంద్రీకరణం దృష్ట్యా ముమ్ముందు ఏర్పడే పంచాయితీ సమితులకు విశేషాధికారాలు లభ్యంకానున్నందువల్లను, ప్రభుత్వ సహకార వ్యవసాయ విధానంలో భూమియాజమాన్యం క్రిందుముల్లో పంచాయితీలకే సంక్రమించనుండడంవల్లనూ, పంచాయితీల ప్రాముఖ్యతను గురించి విశేషంగా చెప్పనక్కరలేదు.

అందువల్లనే కమ్యూనిస్టుపార్టీ ముందుమేల్కొని, రాబోవు ఎన్నికలలో సాధ్యమైనన్ని పంచాయితీలను పట్టుకోవాలని ఇప్పటినుంచే తీవ్రప్రయత్నాలు చేస్తున్నది. ఇతర పార్టీలవారుగూడా ప్రయత్నపడుతున్నారు. అధికారయుతంగా పోటీచేయక పోయినా,



## అనంచూరు సుబ్బమ్మ కాలధర్మం

మైకా రాజుగా ప్రసిద్ధిపొంది, ఆ రోజుల్లో 160 లకలు గడించిన అనుచూరు సుబ్బానాయుడుగారి ధర్మపత్ని సుబ్బమ్మగారు, ఇందుకూరు పేటలో తన మేనల్లుడు మంగిలిపూడి సుందరరావుగారింట, గత 27 తేది కాలధర్మము నొందిరి. ఆమెవయస్సు 85 సంవత్సరాలు. ఈమెకు సంతానములేదు.

1919-లో తన భర్త సుబ్బానాయుడుగారు చనిపోయినది మొదలు ఈమె తన తమ్ముడు మంగిలిపూడి సుబ్బానాయుడు గారింటనే వుంటున్నది. ఈమె కర్మక్రతువులు సందర్భంలో ఈనెల 11 తేది ఇందుకూరు పేటలో అన్నదానం గూడా విరివిగా జరిగింది.

కాంగ్రెస్ నాయకులుగూడా వీటిపట్ల శ్రద్ధ వహించడం, కక్షలకు ఆస్కారంలేకుండా, యోగ్యులైనవారు ఎన్నుకోబడునట్లు చూడడం అవసరం. ఈనాడు ఎన్నుకోబడబోయే పంచాయితీ అధ్యక్షులనుబట్టే, రేపు సమితుల ప్రయోజనం ఆధారపడివుంటుంది. కావున ప్రజలుగూడా చదువుకున్నవారిని, సేవాశక్తిగలవారిని, యోగ్యులను చూచి ఎన్నుకోవడం అవసరం.

## కావలి-కనుపూరు కాల్వలు: అభివృద్ధిపన్ను

వీటి విషయంలో జరిగిన ఆందోళన ప్రభుత్వంలో కొంత కదలిక కలిగించినట్లుంది. ఈ కాలువ వుపయోగం, ప్రజాందోళన, అభివృద్ధిపన్ను చెల్లించుటలో రైతుల సంసిద్ధత మున్నగు విషయాలలో ప్రభుత్వం విచారణ సాగించినట్లున్నది. అభివృద్ధిపన్ను విషయంలో కావలి, నెల్లూరు డిస్ట్రిక్టు కలెక్టర్లు సాగించిన విచారణలో, రైతులు తమ విముఖతను తెలియజేశారని, వారు అదిసంగానే రిపోర్టు పంపారని తెలుస్తున్నది.

పై కాల్వల సంఘాలవారు ఆ కమిటీతో విచారించవలసిందిగా కోరుతున్నాము.

## దివి కొండయ్యగారి రాజీనామా

కందుకూరు శాసన సభ్యుడు శ్రీ దివి కొండయ్యచౌదరిగారు యునైటెడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా యిచ్చారు. వారు డెమొక్రాటిక్ పార్టీలో మాత్రం చేరలేదు. స్వతంత్రుడుక్రింద పరిగణిస్తావన్నారు స్పీకరు శ్రీ కాశీశ్వరరావు.

తన ప్రజాపార్టీని సంజీవరెడ్డిగారు విరాదరించారని; తన రైతువర్గానికి సహకార వ్యవసాయంద్వారా కాంగ్రెస్ అపకారం చేస్తుండడం తన రాజీనామాకు ముఖ్యకారణాలుగా తెల్పారు శ్రీ కొండయ్యగారు.

కొండయ్య ప్రజాపార్టీ పక్షంగా, ఐక్య కాంగ్రెస్ అభ్యర్థిగా శాసన సభకు ఎన్నికైనప్పటికీ; 1957 పార్లమెంటు ఎన్నికలలో తన పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా, తన పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారిని బలపరచారు, అంతేగాదు— "...నన్ను కాంగ్రెస్‌లో సాధారణ సభ్యునిగా చేర్చుకోవలసిందని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షునికి వ్రాస్తున్నాను. శ్రీ గోపాలరెడ్డి, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ ధేబర్ గారలకు పుత్తరములు వ్రాస్తున్నాను" అన్నారు శ్రీ కొండయ్యగారు. కాని యిప్పటి రాజీనామాబట్టి అదేమీ జరగలేదని భావించవలసివుంటుంది.

యువకుడు, విద్యాధికుడు, నోరుగలిగిన కొండయ్య గారిలో రాజకీయ నిలకడవుంటే ఎంతో పైకిరావలసినవ్యక్తి. కాని ఎందువల్లనో అది ఆతనికి సాధ్యపడడంలేదు.

## రెడ్‌క్రాస్ రాజకీయాలు

ఆర్తజన సేవకు అంకితమైన సంస్థ రెడ్‌క్రాస్. రాజ్యాలకు, రాజకీయాలకు అతీతమైన స్వార్థరహిత సేవాసంస్థ అది. అందులో పదవి స్వీకరించడమంటే సంతోషంగాదు. పిల్చి యిచ్చినా వద్దనే బాధ్యతలవి. కాని కాల ప్రభావం కాబోలు, అన్నిరంగాలలో వలెనే అందులోను వ్యక్తుల ఘర్షణలు, అవినీతి ప్రవర్తనలు, ముఠాతగాదాలు ప్రవేశించినవి. వీటి పర్యవసానమే నెల్లూరు రెడ్‌క్రాస్ కార్యదర్శినిగా వుంటున్న డాక్టరు మాత్యూస్ తొలగించబడి, డాక్టరు సుందరరాజన్ ఎన్నుకోబడడం.

రెడ్‌క్రాస్ సంఘానికి మందులు,మాత్రలు, పాలపిండి వగైరా అనేక వస్తువులు వుచిత పంపకానికి విరాళంగా వస్తవి. డాక్టరు మాత్యూసు వాటిని సక్రమంగా వినియోగించడం లేదని, అవి దుర్వినియోగమవుతున్నవని, ఆమె బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం లేదనే పిర్యాదులనేకం పైకి పోయినవని, అందువల్లనే యీ మార్పు జరిగిందని తెలుస్తున్నది. ఈకథ ఇంతటితో సమాప్తం గాకుండా ఆమె క్రొత్తకార్యదర్శికి చార్జియివ్వ నిరాకరించడం, పోలీసురిపోర్టు ఆలోచన జరగడం, అది అవసరం లేకుండానే ఆమె చార్జి అప్పగించడంతో కథ సుఖాంతమైంది.

ఈ చిన్నవిషయానికి యింత రభసా?

## స్కూల్‌ఫైనల్ పరీక్షలు

జిల్లాలోని దాదాపు 48 హైస్కూళ్లకు సంబంధించి పరీక్షలు 17 తేది నుండి జరుగుతున్నవి. దాదాపు 3 వేలమంది విద్యార్థులు పరీక్షలకు కూర్చుంటున్నారు. సాయుధ పోలీసు దళాలు పరీక్షాకేంద్రాలను కాపలా కాస్తున్నవి. ఇప్పటివరకు ప్రశాంతంగా జరిగిపోయినట్లే.

విద్యార్థులలో కొరవడిన క్రమశిక్షణవల్ల, పెరిగిన అవినీతిదృష్టివల్ల పవిత్రమైన విద్యాలయాలలో పోలీసు కాపలా అవసరమైంది. ఇలాంటి భావిపౌరులుగల దేశం ఏమి బాగుపడుతుంది?

ఏయే హైస్కూలులో ఎంతెంతమంది పరీక్షకు కూర్చున్నది వివరాలు మరువారం.

## వి. ఆర్. కాలేజి

కాలేజి 7 తేది మూతబడింది. తిరుగా జూన్ 23 తేది ప్రారంభమవుతుంది.

ఈ నెల 23 నుండి ప్రారంభంకానున్న పరీక్షలలో 300 మంది బి. ఏ. విద్యార్థులు, 101 మంది బి. యస్‌సి. వారు పరీక్షకు కూర్చుంటున్నారు. ప్రియూనివర్సిటీ పరీక్షలు 30 తేది ప్రారంభం కానున్నవి.

బి. యస్‌సి. కి సంబంధించి ముగ్గురు విద్యార్థులు పరీక్షలకు పంపకుండా డిటెయిన్ చేయబడ్డారట. పరీక్షలరుసుం చెల్లించకొని, ఆరునెలల పరీక్షలకు కూర్చోబెట్టకొని, జనవరిలో ఆ ప్రిన్సిపాలు కదిలించకుండా, చివరి నిముషంలో యిట్లు నిలపడం ఏమీ సమం

—కొంద 6-వ పేజీలో

## తిరుగు నోటీసు

* * * *

నెల్లూరుతాలూకా పోచరాజుపల్లి గ్రామ కాపురస్తుడు వేణుంబాక చెంచురెడ్డి వ్రాసుకున్నట్లు తెలియ చేయునది యేమనగా:- జమీన్‌రైతు 13—3—59 తేదిగల పత్రికలో నాపేరుగల సుదర్శనమ్మ ప్రకటించిన నోటీసులోని సంగతులు సర్వఅబద్ధములు. నా ఆస్తులకు నేను సంపూర్ణహక్కులు కలిగివున్నాను. నాఆస్తుల యందు ఇతరులకు ఎవ్వరికి ఏలాటి హక్కులు న్నూలేవు. ప్రత్తి సమీకరణం చేసి నా మీద చేసివుండు దావాలకే తప్ప, మిగత ఇప్పటికి నేను చేసివుండు విక్రయములు - ప్రాంసరీనోట్లు వగైరాలు అన్నియు సక్రమముగా జరిగినవై యున్నవి. అవి చట్టరీత్యా చెల్లతగినవై యున్నవి.

—వేణుంబాక చెంచురెడ్డి.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. Cs. 266 of 53. E. P. 474 of 57.

ఘంటసాల సీతారామయ్య —డిక్రీహోల్డరు.

మాచవోలు సుబ్బయ్య
భార్య పిచ్చమ్మ } —ప్రతివాదులు.

కోర్టు యేలము ప్రకటన:-

యీ నెంబరున యీ క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా 2-డో ప్రతివాది తాలూకు స్థిరాస్తిని యీ నెంబరు డిక్రీ బాకీకిగాను నెల్లూరు జిల్లాకోర్టువద్ద బహిరంగముగా 1—6—59 తేదిన యేలము వేయుదురు.

షెడ్యూలు:- నెల్లూరు శ్రీనివాస అగ్రహారంలో నె 16 రు, డోర్ నె 595 రు పెంకుటి ఇంటి 4 అంకణములున్ను, తాటాకు ఇంటి 3 అంకణములున్ను, ఖాళీస్థలం మొత్తం 18½ అంకణములు. యిండ్లకు సంబంధించిన యావత్తు సామానులున్ను 1—12—48 తేదిగల అనుమానం కాకీలోబడి సర్కారుపాట రూ. 1500/- లు.

—జి. వి. సుబ్రహ్మణ్యం, డి॥ హో॥ వకీలు.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. Cs. No. 5741 of 52 Madras.

E. P. No. 106 of 58.

పొదిలి కొండపనాయుడు —వాది.

బొట్లా చంద్రయ్య —ప్రతివాది.

యీ నెంబరున ప్రతివాది తాలూకు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి 6—4—59 తేదిన నెల్లూరు జిల్లాకోర్టువద్ద యేలం జరుగును.

షెడ్యూలు:- నెల్లూరు రి. డి. యిలాకా ఆత్మకూరు సబ్ రి. లో చేరిన బంగాలదోర్న గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవంగల స్థిరాస్థివివరం:- [తూ] గాజుపిది [ద] బొట్లా చిన వెంకటసుబ్బయ్య యిల్లు [ప] కరేటి చిన వెంకటసుబ్బారెడ్డి పశువులకొట్టాం— ఖాళీస్థలం [ఉ] కరేటి చినవెంకటసుబ్బారెడ్డి కాపురం చేయు యిల్లు. యీ చతుస్సీమ నడుమ ఒంటిదూలం పూరిల్లు రెండు 4 అంకణములున్నూ, ఇందుకు సంబంధించిన తలుపులు, ద్వారబంధములున్నూ, కిటికీలు, అరుగులు, పైకప్పు సామానులున్నూ, అడుగుస్థలం, ఖాళీస్థలము మొత్తం 10 అంకణములు, ప్రహరీ గోడలు వగైరా యావత్తు రూ. 300/- లు.

—తుండి విశ్వనాథం - వాదివకీలు.

# ★ శివారెడ్డి పద్యాలు ★

### బందరు వుప ఎన్నిక

తాగ నలేగినోడు, తలకాయ వున్నోడు
అక్కటకట! వలకరించేవాడు
లేదే ఎలక్షనందు బందర్లో కాంగ్రెసు
కట్టుదిగితె, ఎంత అప్రతిష్ఠ.

చెయ్యదగిందేదో, చెయరానిదేదో,
ఏది యప్రతిష్ఠ, ఏది ప్రతిష్ఠ,
పట్టిమాద దంతకనికైన పద్యేర
పాష్టగింత; నగ్న సత్యమింత.

కన్నతల్లివంటి కాంగ్రెసు కడిపాయ్యె
తవతితల్లివంటి సంస్థలాస్తె
పైకి, మరల నీవు పాతాళలోకాని
కొనుమటో తావ్ గట్టుకొక్కవింక.

వలకరిరావు! పోటీ
సలుపకు కాంగ్రెస్సు మాస్టా సంతానముతో
గలుపకు చేతులు కన్నా
ఫలితమ్ము, వృథా ప్రయాస కల్పిగోకతావ్.

కాన్నసభలో నూర్ల సంఖ్యంది కాంగ్రెసు
తాము గెలిచి చేసెదేమి స్వామి?
పోటీ మానుకొండి, పారజాటుకుదరకండి,
తప్పదపజయమ్ము తప్పకోండి.

జాతీయోద్యమమున ప్ర
ఖ్యాతి వహించింది బందరన్ని విధాలా
తాతలు తండ్రులు కూర్చిన
నీతిని ఓటర్లు తాము నిలబెట్టాలె.

### ఆంధ్ర ముఖ్యమంత్రి

కాలానికి దగినోడివి,
యాలోచన మెండు, యింతకంతకునట్టే
లాలాదిఖదవు, సైరా
నీలము సంజీవిరెడ్డి; నీకు జోహారుల్.

వగలమారివోళ్లు వగవాళ్ళ ప్రశ్నిస్తె
ఆదకొంతమంది పైడుకేస్తె
అన్య; మేము యాన్సరిచ్చేరి లేదన్నావ్;
శత్రుకోటి నీవు జయించినావు.

ఆంధ్రముఖ్యమంత్రి కంతకాలన్నారు,
మురిసినారు కొంప మంచినారు,
మన యిలాక సంఖ్య మరికాస్త పెరిగింది
నీలమయ్య యింద్రజాలమేందో!

కలుపుకోండి తాము కాంగ్రెసుపార్టీలో
పండువాచి యొంతమందినైన
చేరదలచినోళ్ళ చెవు కాస్త గొరకండి
అవసరమ్ము మనకు ఆనవాలు.

### రామకృష్ణరాజు

కాలుహోపె తిరిగి కాంగ్రెసుపార్టీలో
రామకృష్ణరాజురయ్యనొచ్చి
ఎంతగానో మేము సంతోషపడ్డాము
తిరిగి తిరిగి కాళ్ళు తిప్పుటంతె.

### చైనా పంట

దేనికయ్యె? చైన దేశంలో పంటల్ని
కూర్చి తాము తుడుముగొట్టుతారు?
ఘనుడు అజయఘోషు గాలిపోకిందేమొ
వక్కరవ్వ దేశముక్కు తమకు.

### హరికథ

గంట తొమ్మిదాయె గండార మెళ్ళారు
చూడబోతె కథకు అడమాని
పేరు 'దుర్గరాయి' నోరెత్తె మళ్ళాలు
కంఠమెత్తె బాళ్ళు కరిగిపోవు.

### పశ్చాత్తాపం

ఎగాజివోల్ను కూర్చి ఏ సేదా ప్రాకాను
మిత్రదృష్టి వారిమేలుగోరి
అర్ధమయ్యెకాలో ఆయాసపడ్డారు
పుల్లబెట్టిసారు వాళ్లకవరో.

నిజము చెప్పినోడు నిష్ఠూరపడతాడు!
గొప్పవాడు కుర్ర తప్పడోడు!
కలము చెట్టబోతె చలిబుట్టకొస్తాంది,
మూగనోమునోస్తె సేగిలేదు.

ఏమి తెలియనోళ్ళే ఏ గాలి కాదాక
యొత్తచేతగాని మెత్తనోళ్లే,
ఎగాజివోలు తాము ఎమ్మెల్యేయ్యల
సర్దుకోండి కాలుజారపడ్డ.

### మంత్రి పట్టాభిరామారావు

పట్టాభిరామరావూ!
చట్టము సవరించినావు సదుపాయంగా
గపైక్కరి మాసేజ
రైటో గ్రాంట్సుల్లకింక రెక్కలువచ్చెగా.

---


**నేషనల్ (గార్డెన్) లాడ్జి**
**లాడ్జింగ్ హోం. - నెల్లూరు**
క్రొత్త నిర్వాహకం

విశ్రాంతికోరు బాటసారులకు - ప్రశాంతంగో చదువుకొను పరీక్షవిద్యార్థులకు - గౌరవమైన అధికారులకు చాలా అనుకూలమైన వాతావరణం - గదులు - వసతులు - కేసరిలో మంచిచల్లదనం - రైలుస్టేషన్, బస్సుస్టాండు - బజారు - కోర్టులకు సమీపం - చౌకరేట్లు.

—మేనేజరు.


# ఆంధ్ర శాసనసభ

(5 వ పేజీతరువాయి)

దానికంటే, ఆ మాట వైటకెస్టి దానిపై ఏర్పడే పరిణామానికి సంసిద్ధం కమ్మని శ్రీ కళా వెంకట్రావు, రామకృష్ణారెడ్డి గారిని హెచ్చరించారు. ఇది సభాసాంప్రదాయ విరుద్ధంగా వున్నదని స్పీకర్ అన్నారు. మంత్రిని తొలగడమనే విషయం సభా సాంప్రదాయ విరుద్ధమూ కాదు, వారిట్లా కోరారని సభలో చెప్పడం సభాసాంప్రదాయ విరుద్ధమూ అని సోషలిస్టు సభ్యుడు స్పీకర్ను వివరణ కోరగా, వారికి తోచినచ్చి, ఆ సభ్యునిపై చర్య తీసుకుంటానని స్పీకర్ హెచ్చరించారు. సభాసాంప్రదాయ విరుద్ధమైన శ్రీ బత్తెన రామకృష్ణారెడ్డిగారి ఆరోపణనూ, దానికి రెవెన్యూమంత్రి యిచ్చిన సమాధానాన్ని, శాసనసభా రికార్డులనుండి తొలగించవలసిందిగా స్పీకర్ శ్రీ కాశీశ్వరరావు ఉత్తర్వు చేశారు.

## శాసనసభ్యుల ఆస్తిపాస్తుల సేకరణ

ప్రభుత్వోద్యోగులవలెనే, శాసనసభ్యుల ఆస్తిపాస్తుల వివరాలను సేకరిస్తే బాగుంటుందని, యీ విషయం ప్రభుత్వ ఆలోచనలో కలదా అని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ గారు అడిగారు. ఆ విషయం సభ్యులకే విడిచి పెట్టామని ముఖ్యమంత్రి ఛలోక్తి విసరారు. ఇందునుగురించి శాసనం చేయడానికి ప్రభుత్వమే పూనుకోకూడదా అని మళ్లీ ప్రశ్నించే సరికి, స్పీకర్ జోక్యం కల్పించుకొని, దీనిని గురించి సభ్యులే అనధికార తీర్మానం ప్రవేశ పెట్టవచ్చునని స్పీకర్ అన్నారు. ప్రభుత్వమే అపని చేస్తే తాము బలపరచడానికి సంసిద్ధంగా వున్నామన్నారు.

## పద్దులపై చర్చలు: మంత్రుల సమాధానాలు.

రెవెన్యూ పద్దుపై మాట్లాడుతూ, భూమి శిస్తువసూళ్లను గ్రామ పంచాయితీలకే అప్పగించాలని శ్రీ యస్. రంగనాథ మొదలియార్ గారు సూచన చేశారు. రెవెన్యూబోర్డును రద్దు చేయాలని, డివిజనల్ కమీషనర్లను నియమించాలని ప్రతిపక్ష సభ్యులేకాక, కొందరు కాంగ్రెసు సభ్యులుకూడ సూచించారు. చర్చలో పాల్గొన్న సభ్యులందరూ రెవెన్యూ శాఖ పరిపాలనలో తీవ్రమైన మార్పులు జరగాలని కోరడం గమనార్హమైన విషయం. సహకార వ్యవసాయమును సమర్థించిన వారిలో రెవెన్యూమంత్రిగారితోడు శ్రీ వేముల కూర్మయ్య గారొక్కరే సభలో కనిపించారు. ఈయన గారు, ప్రధాని శ్రీ నెహ్రూగారి కంటే ఒక మెట్టుపైన వున్నట్టున్నది. సహకార వ్యవసాయంలో, భూమిపై హక్కు ఆ రైతులకే వుంటుందని ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన ఈయనకు నచ్చలేదు. భూములన్నీ సహకార సంఘాలకే చెందాలి, పంటలను మాత్రమే పంచుకోవాలన్నారు. రెవిన్యూమంత్రి రెవిన్యూబోర్డు రద్దుగాని, పంచాయితీలచే పన్నుల వసూళ్ల పద్ధతిగాని అంగీకరించలేదు. బెల్లం ఉత్పత్తికి పనికివచ్చే నీరాకు సంబంధించి తాటిచెట్లకు వేస్తున్న రు. 3–4–0 పన్నును మినహాయిస్తామన్నారు. తెలంగాణాకు ప్రొహిబిషన్ విస్తరింపజేసే విషయం, తెలంగాణా ప్రాంతీయసంఘ నిర్ణయాలపై ఆధారపడి వుంటుందన్నారు. సేవా సహకార సంఘాలను, సామూహిక వ్యవసాయమును ప్రవేశపెట్టేందుకు చర్యతీసుకుంటామని; అందుకు సంబంధించి ఒక బిల్లుకూడ తీసుకువస్తామని రెవెన్యూమంత్రి వక్కాణించారు. వాణిజ్య పంటలపై పన్నుల విధింపులో ఒక క్రొత్త పద్ధతిని ప్రవేశపెట్టుటకు ఆలోచిస్తున్నారు. తక్కావి రుణాలకు సంబంధించి, ప్రస్తుత భూమి మార్కెట్ రేట్లనే అనుసరించాలని వుత్తర్వు చేసినట్లు చెప్పారు. ఇప్పటికి చీడలకు మూడులక్షల ఎకరాలు పంచామనీ, యింకా 30 లక్షల ఎకరాలు పంచబోతున్నామని అన్నారు. చేరుకనగపంటకు (కొన్ని జిల్లాతాలూకాలలో మినహా) అన్ని చోట్లనూ, సమస్తపు అన్ని జిల్లాలలోను పూర్తి కిస్తురిమిషన్ మంజూరుచేశామని చెప్పారు. 1959 సంవత్సరాంతంలోగా యినాము రద్దుకు క్రొత్తబిల్లు తీసుకొని రాబోతున్నామని చెప్పారు.

## స్థానిక స్వపరిపాలన

స్థానిక స్వపరిపాలనశాఖ పద్దుపై చర్చకు సమాధానమిస్తూ, గ్రామాలలో సేవలు పట్టుకొని చేయాల్సి వున్నా, పోరంబోకులన్నీ పంచాయితీలకే ఒప్పచెప్పామనీ మంత్రి సంజీవయ్యగారు చెప్పారు. కంపెనీలచట్టం క్రింద పంచాయితీలకు ఒక బ్యాంకు ఏర్పాటు చేస్తామన్నారు. పన్నులలో ఎంతవంతు పంచాయితీలకివ్వాలనే విషయం పరిశీలనలో వుందన్నారు.

## వ్యవసాయం

వ్యవసాయశాఖ పద్దుపై మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ, ధరల నిర్ణయ విధానం రైతులకు అనుకూలంగా లేదనీ, పద్దుకు నిర్ణయించిన ధరలుకూడా లాభసాటిగా లేవనీ; ఇతర నిత్యజీవితావసర వస్తువులకంటె ఆహార పదార్థాల ధరలే తక్కువగా వున్నవనీ, చెప్పారు. అధికాహారోత్పత్తికి ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ చర్యలను వివరించారు. దూరదృష్టిలేని ప్రభుత్వ విధానాలవల్ల ఆహార ధరలు పెరిగినవని సభ్యులు విమర్శించారు, నెల్లూరులోకూడ ఒక ధాన్యం గిడ్డంగి నిర్మాణం కాగలదని మంత్రి తిమ్మారెడ్డి వెల్లడించారు.

## విద్యాశాఖ

విద్యాశాఖ పద్దుమీద మాట్లాడుతూ, మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు, 1961–62లో రాష్ట్రమంతటా ఆరేండ్ల బిడ్డలందరికీ, నిర్బంధ ఉచిత విద్య గరపబడుతుందన్నారు. 1958–59లో విశాఖపట్నం, పశ్చిమగోదావరి, అనంతపురం, పశ్చిమగోదావరి, కృష్ణా, చిత్తూరు జిల్లాల్లోను ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకోబోతుందన్నారు. రాష్ట్రంలో 4464 స్కూళ్లులేని కేంద్రాలు గలవనీ, వచ్చేసంవత్సరాంతంలో స్కూలులేని గ్రామమంటూ వుండదని మంత్రిగారు హామీయిచ్చారు.

అమ్మకంపన్ను పద్దు చర్చపై మాట్లాడుచూ చాలమంది సభ్యులు ఆహారపదార్థాలపై అమ్మకంపన్ను రద్దుచేయాలని కోరారు. పందిపెంటమీదకూడ అమ్మకంపన్ను వేస్తున్నారని ఒక కాంగ్రెసు సభ్యుడు చెప్పారు. ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి సమాధానం చెప్తూ, ఆహారధాన్యాలమీదనే 2 కోట్లు అమ్మకంపన్నుద్వారా లభిస్తున్నదని, అందువల్ల దానిని రద్దుచేసే సమస్యే లేదన్నారు.

## మంత్రివర్గబలం హెచ్చింది

ఈ వారంలో మరో ఇరువురు ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెసు శాసనసభా పక్షములో చేరారు. కాంగ్రెసుబలం 204 కు పెరిగింది. ప్రతిపక్షాలబలం 96కు దిగజారింది. మెరుగుపడిన యీ పరిస్థితి మంత్రుల మాటలలో, ఉపన్యాసధోరణులలో అప్పుడే వ్యక్తమౌతున్నది. (17–3–59)

---


★ ఎ. సి. సి. సిమెంటు
★ చార్మినార్ సిమెంటు రేకులు
★ ఎస్–అండ్–ఎల్ గాల్వనైజుడు పైపులు
★ ట్రక్కులు - ట్రక్కులైనులు - స్లీపర్లు
★ ఇంకను మైనింగుకు

అవసరమైన ఇతర సామగ్రి మావద్ద దొరుకును.

**The Muscovite Mica House**

Registered Stock holders For IRON & STEEL

GUDUR

# జనవాణి

ఈ శీర్షికక్రింద వివిధ సమస్యలనుగూర్చి పాఠకులు చర్చించవచ్చు. తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చవచ్చు. వ్యక్తిగత దూషణలకుమాత్రం యిది వేదికకాదు. —సం. జ. రై.

## అడిషనల్ జిల్లా మునసబ్‌కోర్టు కందుకూరులోనే పెట్టాలె.

అడిషనల్ జిల్లా మునసబ్ కోర్టును కందుకూరులో ఏర్పాటు చేస్తామా లేక కనిగిరిలో వుంచుతామా అని తర్జన భర్జనలు జరుగుచున్నవి. ప్రస్తుతం కనిగిరి జిల్లా మున్సబ్ కోర్టులో జరిగే వ్యవహారాలన్నీ కందుకూరు తాలూకా వేనని చెప్పవచ్చును. కందుకూరు తాలూకాలోని కొండపి తదితర తీర ప్రాంతాలనుండి కనిగిరికి 50 మైళ్లు అతి ప్రయాసతో ప్రయాణం సాగించవలసి వస్తున్నది. కాబట్టి అడిషనల్ జిల్లా మునసబ్-మేజస్ట్రేట్ కోర్టును కందుకూరులోనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వమును ప్రార్థిస్తున్నాము.

కలికివాయి, బిట్రగుంట —సి. నరసింహారావు, బి. ఏ., బి. యల్.

## రంగనాయక పదసాగర్ ప్రాజెక్టు

1949 సంవత్సరంలో, కనిగిరి తాలూకా లింగారెడ్డిపల్లెలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన రైతుమహాసభలో పాలేటిమీద రంగనాయక పదసాగర్ ప్రాజెక్టును నిర్మించాలని కోరబడి, ఆ సంవత్సరమే ప్రాజెక్టు పరిశీలనకూడ జరిగింది. దాదాపు 10 లక్షల ఖర్చుతో 5 వేల ఎకరాలభూమికి ఈ ప్రాజెక్టు ఉపయోగ పడగలదని అంచనా వేయబడింది. కాని తర్వాత యీ విషయమై ప్రభుత్వం మరచినట్లున్నది. నాగార్జునసాగర్ హైలెవల్ కాల్వకూడ మా ప్రాంతానికి ఉపయోగ పడదు. ఈ పరిస్థితుల్లో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు అసెంబ్లీలో నోరుమెదపక పోవడం విచారకరం. కాబట్టి ప్రభుత్వం యీ ప్రాజెక్టును గురించి పునః పరిశీలన చేయించి కనీసం మూడవ ప్రణాళికలోనైనా చేర్పించి త్వరగా నిర్మాణం ప్రారంభమగునట్లు చూడవలసిందిగా కోరుతున్నాను.

వేలటూరు, గొల్లపల్లి —డి. రంగయ్య, గ్రామసేవలిస్టుకమిటీ కార్యదర్శి

## గోగులపల్లి—వింజమూరు బస్సు

ఎన్నాళ్లుగానో కోరుతుండిన మొగళ్లూరు వింజమూరు బస్సురూటు యీనాటికి మంజూరు చేశారని విని సంతోషిస్తున్నాము. ఈ బస్సురూటును గోగులపల్లె వరకు పొడిగిస్తే బాగుంటుంది. ఆ బస్సు మొగళ్లూరుకు ఉ. 11 గం.కు వచ్చి సాయంత్రం 3 గంటల వరకు వుండేదానికంటే, గోగులపల్లెకు ఆ రూటును పొడిగించితే, ఆ మార్గంలో యింకా అదనంగా రెండుమూడు గ్రామాలవారికి సౌకర్యంగా వుంటుంది. మొగళ్లూరులో ఉదయం బస్సులు అందనందువల్ల, కొందరు కనిగిరివరకు నడిచి వెళ్లవలసి వస్తున్నది. కాబట్టి ఈ రూటును గోగులపల్లెకు పొడిగించమని ఆర్. టి. ఓ. గారిని కోరుతున్నాము.

మొగళ్లూరు. —యస్. ఖాదర్.

## కమ్యూనిస్టుల దుష్ప్రచారం

కావలి గరల్సుహాస్టలు మేనేజరుగా నేను హాస్టలుబాలికలపట్ల అవినీతికరంగా ప్రవర్తిస్తున్నానని కామ్రేడ్ అల్లంపాటి రామచంద్రారెడ్డి విశాలాంధ్ర పత్రికలో దుష్ప్రచారం సాగించాడు. ఆ వార్తలో, ఏమాత్రం నిజంలేదు. కొందరు కమ్యూనిస్టు బాలురు, పై హాస్టలుబాలికలపట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే ఆ ట్టివారిని దండించినందుకు, యిట్టి విషయాల్లో జాగ్రత్తగా వుండమని కొందరు బాలికలను హెచ్చరించినందుకు, నాపై విషపెట్టి కమ్యూనిస్టులు కొందరు బాలికలవద్ద తెల్లకాగితాలపై చేవ్రాళ్లు చేయించుకొని, ఏ కేసో వ్రాసి నాపై అపనిందలువేసి, అగౌరవపరచుటకు ప్రయత్నిస్తున్నారు. నిజానిజాలు గుర్తించవలసినదిగా ప్రజలను కోరుచున్నాను.

— యస్. తిరిపాలు, కావలి హరిజన గరల్సు హాస్టలు.

## ★★ పల్లెలు ★★

(4 వ పేజీ తరువ)

గ్లు కూనే శేకకు యిల్లుచేర్చినా; కుండల్లో నీళ్లు పోసినా; నడిదారిలో మకాంవేసినా మన పల్లె కొంతమంది సానుభూతిపరులైనా చూపుతారు. జీవంలేని మన బ్రతుకులిట్లా తెల్లవారుతున్నయ్యనుకో; పాపం! ఎండబడక ముందే బస్సెక్కే మన సహచరులు — డ్రైవర్లు, కండక్టర్లు — తిండితిప్పలు లేకుండా అర్ధరాత్రి వరకు అల్లాడడం మనం చూడలేకపోతున్నాము. మనం యీ దీర్ఘ దుస్థితులనుండి బయటపడడం ఎప్పుడో? పదిమందిలో గౌరవంగా తిరగడమెప్పుడో? మన ఈ స్థితినిగూర్చి ఏదేముడికి చెప్పుకోను?" అంటూ ఒక పెద్ద నిట్టూర్పువిడిచి ఆ పెద్ద బస్సు తనసోద మానేసింది. ఇంతలోనే ఎవరో పెద్దరెడ్డి బస్సువాళ్లవరుస్తూ, చేత తోలుసంచి బట్టుకొని, పండ్లబుట్ట ఎత్తించుకొని హడావిడిగా వాటివైపు వస్తున్నాడు. ఆయన అరపులతో బస్సులో తూగుతున్నవారు మేల్కొన్నారు. పట్టణంలో బ్రతుకుతెరువు, పల్లెటూళ్లో కాపురముండే ఒకదినప్రయాణీకుడు ముఖం చేలాడేసుకొని, అరుస్తున్నవారివైపు సానుభూతిగాచూస్తూ, బస్సు ఎప్పుడుబయలుదేరుతుందాఅనినిరీక్షిస్తున్నాడు. బస్సుల దుస్థితికి ప్రయాణీకులు కొందరు ఆతనిని పాడిచిపెరుతున్నారు. డ్రైవర్లు బస్సులెక్కారు. క్రిందున్న ప్రయాణీకులు వాటిని పెరుతున్నారు. పెద్దరెడ్డి చిన్నబస్సు మొదటి సీటు అలంకరించాడు. దిన ప్రయాణీకుడు పెద్దబస్సులో యిరుక్కున్నాడు. రెండూ కదలలేక కదిలి పోయినవి. ఇవి ఏవూరి బస్సులైంది ఆచీకట్లో కనుపించలేదు. మరొకసారి చూచి చెప్తాలెండి!

నేను తిరుగుముఖం పట్టాను. యిల్లాయపాలెం బస్సువచ్చిందా అని ఒకాయన ప్రశ్నిస్తున్నాడు. ఈదూరు బస్సులు పోయాయా అని మరొకరు అడుగుతున్నారు. స్టాండులో కాస్త ప్రయాణీకుల సంచలనం కనుపించింది. బస్సుల ఘోషను తలపోసుకుంటూ బాదారిన నేను పోయాను. —బాటసారి.

## కనిగిరి అగ్నిప్రమాదం

12 తేది సాయంకాలం టవున్ మధ్యలో పోస్టాఫీసు వెనుక అగ్నిప్రమాదం సంభవించి పది యిండ్లలో అగ్నికాహుతి బడింది. ప్రజలు, అధికార్లు, రాజకీయవాదులు అందరూ సహాయపడి మంటల నార్పగలిగారు. సీటీసపతి లేనందున అగ్నిదేవుడు దుస్తామై పోయింది. అగ్నిప్రమాద బాధితులకు మండల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి. వి. కొండయ్య, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పసరకంటి బసవయ్య గారలు భోజన సదుపాయాలు గావించారు. తాలూకాలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా వుంటవి. అందువల్లనే కనిగిరిలో అగ్నిమాపక దళాన్ని పెట్టవలసిందిగా పదేళ్ళనుండి ఆందోళన చేస్తున్నాము. కాని ఆ ఆందోళనంతా నిరుపయోగమైంది. వేసవికాలం వచ్చింది. అగ్నిప్రమాదాల భయం హెచ్చింది. ఇప్పటికైనా అగ్నిమాపక సౌకర్యాన్ని కల్గించవలసిందిగా కోరుతున్నాము.

—వై. సంగయ్య

## ముదివర్తిపాళెం వదాన్యత

నెల్లూరుజిల్లాకు కేటాయించిన కోళ్ళ పెంపక కేంద్రాన్ని ముదివర్తిపాళెంలో నెలకొల్పుటకు నిశ్చయించింది ప్రభుత్వం. దీనికి అవసరమగు స్థలాన్ని నిడిముసిలి వాస్తవ్యులు శ్రీ బత్తిన రామసుబ్బారెడ్డి, సుందరరామరెడ్డి సోదరులు దానంయిచ్చారు. దీని విలువ నాలుగువేల రూపాయలు. బత్తిన సోదరుల సహాయానికి మా కృతజ్ఞత.

—చిల్లకూరు సుబ్బారెడ్డి పంచాయితీ అధ్యక్షుడు

## ఆనెపూడిలో ఫారెస్టు అధికార్లకు దెబ్బలు!

మా స్లూరుపేట తాలూకాలో అచ్చటచ్చట గ్రామపార్టీలు తలెత్తుతున్నవి. ఇటీవల మేలుపాకలో స్వల్పమైన భూమితగాదా ఆధారంగా రెండువర్గాలమధ్య కొట్లాటలు జరిగి, 50 మందిమీద కేసుపెట్టడం, వారు జామీనుపై విడుదలకావడం జరిగిందట. దీని వెంటనే మాంబట్టులోకూడా రైటింగు జరగడం, అక్కడా 40 మంది అరెస్టుగావడం జరిగిందట.

ఇవి యిట్లావుండగా యీ నెల 7 తేది ఆనెపూడికి సంబంధించిన అరిగుండం అడవిలో మేస్తున్న ఒక మేకల గుంపును అటవీ శాఖోద్యోగులు అటకాయించగా, యిరువర్గాలమధ్య కీచులాటలో ఒక ఫారెస్టరు, ముగ్గురువాచర్లకు దెబ్బలుతగిలి, సూళ్లూరుపేట ఆస్పత్రిలో చికిత్సపొందారని తెలుస్తున్నది. గ్రామాలలో యింకా వ్యక్తులనిరంకుశత్వాలుపోలేదు. ప్రభుత్వం ఎంతో సదుద్దేశ్యంతో కొన్నికొన్ని గ్రామాలను చేర్చి పంచాయితీలుగా నిర్మాణం చేస్తే, వాటి పేరుతో కక్షలు పెంచుకొని, స్వార్థాలు సాధించుకోవాలనే వ్యక్తులు లేకపోలేదు. కరవేగంతో ముందుకుపోతున్న కాలానికి ఎదురీదే ఏకతత్వాలు ఏమవశ్యంతాలకు దారితీస్తవో? —మా. గూ. వి.

## కురిచేడు క్లబ్బు

అన్ని హంగులతో నాలుగేళ్లనుండి చక్కగా జరుగుతుండిన క్లబ్బు, గ్రామస్తుల పుదాసీనత కారణంగా గత 15 తేదినుండి మూతబడింది. చిన్నగ్రామాలలో యిలాంటి సౌకర్యాలు ఎంతో ఉత్సాహంతో కల్గించుకుంటుంటే, కురిచేడు వారు వున్నదానిని పోగొట్టుకోవడం విచారకరం. క్లబ్బు సరకరాలన్నీ మరేదైనా సంస్థకిచ్చుటకు సభ్యులు తీర్మానించారు. ఇప్పటికైనా గ్రామముఖ్యులు క్లబ్ అవశ్యకతను గుర్తించి, దానిని నిల్పుకొందురని కోరుచున్నాను.

—ప్రధాన కార్యదర్శి.

## నెల్లూరు శాసనసభ్యులు

(5-వ పేజీ తరువ)

వచ్చునన్నారు. సహకార వ్యవసాయాన్ని ప్రయోగం చేయదలచుకుంటే, భూదానముగ వచ్చిన భూములలో ఆ విధానమును ఏల ప్రయోగించి చూడరాదని శ్రీ కొండయ్య గారు ప్రశ్నించారు.

ప్రభుత్వం అమలుజరిపేది గత జనరల్ ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలనా? లేక నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలనా? అని శ్రీ కొండయ్య ప్రశ్నిస్తే, ఆ సభ్యుడు ఎట్లాఅనుకున్నా,అభివృద్ధి నిరోధకుడేవిధంగా భావించినప్పటికీ, తమ బాధ్యతలేమిటో తమకు తెలుసునని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

### సానికొమ్ము కాశిరెడ్డి

స్థానికసంస్థల పద్దుపై చర్చకు మంత్రి శ్రీ సంజీవయ్య సమాధానంచెప్పిన అనంతరం శ్రీ కాశిరెడ్డిగారు ఒకకోత తీర్మానం ప్రతిపాదించారు. కాని ఆ తీర్మానం వీగిపోయింది. తర్వాత వ్యవసాయశాఖ పద్దుపై మాట్లాడుతూ, ఆహారపరిస్థితి మెరుగవుతున్నదనీ, అక్టోబరు — డిసెంబరుమాసాల్లో ధరలు తగ్గుముఖం పట్టాయని వ్యవసాయశాఖా మంత్రి చెప్పడంలో నిజంలేదన్నారు. పన్నెండుదేమాసాల్లో అధికధరలకు వ్యతిరేకంగా నెల్లూరులో పెద్దపెట్టున ప్రదర్శనోత్సవ జరిగదమూ, మంత్రిగారు మరచిపోయినట్లున్నదని శ్రీ కాశిరెడ్డిగారన్నారు. వాస్తవపరిస్థితిని యిలా మరోక విధంగా చిత్రించడంలో మంత్రిగారికేదో ఉద్దేశముననట్లున్నదన్నారు. రైతులకు సరైనధర ముట్టకూడదని ఎవరూ అనడంలేదు. కాని మధ్య దళారీలవల్లనే ధరలు యిప్పుడిలా పెరుగుతున్నాయన్నారు. మూడేళ్ళలో ప్రభుత్వం ప్రణాళికాసొమ్ములో 27 శాతం మాత్రమే ఖర్చుపెట్టిందనీ, వ్యవసాయానికి సంబంధించిన ప్రతి శాఖలోనూ ఖర్చును మరింత తగ్గించుకోనే వీలుందనీ, వ్యవసాయ రంగంపట్ల యీ నిర్లక్ష్యం కూడదన్నారు శ్రీ కాశిరెడ్డిగారు.




**In the Court of the District Munsif Visakhapatnam**

S. C. No. 682 of 1958.

Shamshuddinkhan —Plaintiff

V. O. Halloran, Passenger Driver, S. E. Railway, Santragachi Railway Station. —Defendant

The defendent, residing in Santragachi Railway Station S. E. Rly where as plaintiff has instituted a suit against you for Rs. 339-8-0 interest and costs, you are hereby summoned to answer in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit on 28th day of March 1959 at 11 O' clock in the noon.

Take Notice that in default of your appearance on the day (and hour) before mentioned the suit will be heard and determined in your absence.

—P. RAMA RAO, Plaintiffs' Advocate

బావులు - రోడ్డు రిపేర్లకు

## టెండరు నోటీసు

* * *

కోవూరు తాలూకా పెనుబల్లి గ్రామ పంచాయతీ బోర్డుకు సంబంధించిన క్రింది వివరించిన పనులకు 30-3-59 తేది సోమవారము మధ్యాహ్నం 3 గంటల వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును.

| పనివివరం: | ఎస్టిమేటు మొత్తం: | టెండరు ధరావత్తు |
|---|---|---|
| నడిపీధిబావి | రు. 500/- | రు. 25/- లు. |
| కమ్మరిబావి | 190/- | 10/- |
| కంసాలిబావి | 490/- | 25/- |
| కాగోళ్లపాటి రోడ్డు | 1800/- | 90/- |

మిగత వివరాలు నావల్ల తెలిసికోవచ్చును.

—చెన్నారెడ్డి రామచంద్రారెడ్డి, అధ్యక్షుడు.

వడ్లకొట్లు కట్టుటకు

## టెండర్లు పెట్టండి

* * *

నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా, ఇనమడుగు గ్రామం కోఆపరేటివ్ రూరల్ బ్యాంకు వారికిగాను అదే గ్రామంలో 11 ధాన్యం కొట్లు కట్టుటకు 30-3-59 తేది సోమవారం మధ్యాహ్నం 3 గం॥వరకు సీల్డు టెండర్లు మా ఆఫీసులో తీసికొనబడును. కాంక్షనుకాబడిన మొత్తము రూ. 32500/- లు. టెండరు డిపాజిట్టు రూ. 2000/- లు. మిగత వివరాలు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

—బెట్టి గోపాలకృష్ణారెడ్డి - అధ్యక్షులు.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 142 of 51. E. P. 187 of 58.

ఘంటసాల సీతారామయ్య —డిక్రీహోల్డరు.

మురార్జల వెంకటరెడ్డి —ప్రతివాది.

కోర్టు వేలం ప్రకటన:.

పై నెంబరు పై క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ప్రతివాది తా॥ స్థిరాస్తిని పై డిక్రీబాకీ గాను నెల్లూరు జిల్లాకోర్టువద్ద బహిరంగముగా 30-3-59 తేదిన వేలము వేయుదురు.

షెడ్యూలు:- నెల్లూరు మునిసిపాలిటీ [illegible] నెంబరు ప్రతివాది తా॥ వార్డు నె 15 రు డోర్ నె 299 రు పెంకుటియిల్లు 4 అంకణము [illegible], [illegible] తా॥ పూరియిల్లు 3 అంకణములు, ఖాళీస్థలం 5 అంకణములున్ను, ఇంటి [illegible]

పర్యం [illegible] రూ. 1500/- లు.

—[illegible], డి॥ ప్లీ॥ వకీలు.

# ★ హైదరాబాదు లేఖ ★

(3 వ పేజీ తరువాయి)

ఇదినిజమైనా కాకపోయినా ఋణభారం తక్కువగావుండి, చెల్లించవలసిన వడ్డీలు అమితంగా లేకపోతే, 'ప్రజలపైన కొత్త పన్నులు వేయవలసిన అవసరం అంతగా వుండదు.

### చిన్న నీటివనర్లపై మంత్రుల దృష్టి తగినంతగాలేదు!

ఎప్పుడో ఫలితాలనిచ్చే బృహత్తర పథకాలపై ఖర్చువల్ల కలుగుతున్న ఇతర ఫలితాలు చాలా వున్నాయి. తెలంగాణాలో కాకతీయులకాలంనాడు నిర్మింపబడిన నీటి వనర్లు పెక్కు ఉన్నాయి. వీటిలో కొన్ని ఇప్పటికీ ఉపయోగంలో ఉన్నాయి. మరి కొన్నింటికి మరమ్మతులు చేస్తే ఇంకా ఎక్కువ ఉపయోగంగా ఉంటాయి. కొన్నింటికి, పాఖాల చెరువులాంటివి — కాలవలు గండి పడివున్నాయి. లేక మట్టి నిండి పూడి పోయాయి. వీటిని స్థానిక రైతులు ఎన్నోసార్లు నీటి పారుదల మంత్రిల దృష్టికి గత పది సంవత్సరాలనుంచి తెస్తున్నారు. అయినా డబ్బులేదనే నెపంపై వాటిపైపనులు ప్రారంభించడంలేదు. ఇలాంటి చిన్న, మధ్యరకమైన నీటివనర్లు— సద్యఃఫలితాలనిచ్చేటటువంటివి— ఆంధ్రప్రాంతంలోకూడా చాలా ఉన్నాయి. వీటిపై మంత్రులదృష్టి పడవలసినంతగా పడడంలేదనే చెప్పాలి. చిన్న నీటివనరులక్రింద నిరుటికన్న ఈ సంవత్సరం హెచ్చు మొత్తాన్ని కేటాయించినా, జరగవలసిన పని దృష్ట్యా, అది చాలా తక్కువేనని చెప్పాలి.

### కర్నూలు ఆసుపత్రిలో పరిశీలనకు కేసులులేవు!

వైద్యశాఖక్రింద, ప్రజారోగ్యశాఖకుకూడ, దాదాపు 360 లక్షలను వచ్చే ఆర్థిక సంవత్సరంకోసం శాసనసభ మంజూరు చేసింది. ఈ సంవత్సరం వరంగల్లులో వైద్యకళాశాల అవతరిస్తుంది. ఇందుకోసం పది లక్షలతో అక్కడ మహాత్మాగాంధీ వైద్యాలయాన్ని విస్తృత పరుస్తారు. అధునాతన పరికరాలు చేకూర్చుతారు. నిరుడు కర్నూలులో వైద్యకళాశాలను పెట్టారు. కాకినాడలోకూడా ప్రైవేటు రంగంలో ఒక కళాశాల వచ్చింది. వచ్చే నాలుగైదు సంవత్సరాలలో ఈ కళాశాలల కారణంగా రాష్ట్రంలోని ప్రస్తుత 250 మంది డాక్టర్ల కొరత తీరుతుందని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు. వైద్య విద్యలో ఇంత అభివృద్ధి ఇటీవల ఏ రాష్ట్రంలోను జరగలేదని వారు భావిస్తున్నారు.

వైద్యకళాశాలకు ఒక్కొక్కదానికి మొత్తం 90 లక్షలైనా పడుతుందని అంచనా. ప్రతికళాశాలకోసం అన్ని సౌకర్యాలు కల పెద్ద వైద్యాలయం ఉండాలి. లేకపోతే చికిత్సకేసే ప్రత్యక్షానుభవం వైద్య విద్యార్థులకు లభ్యం కాదు. ఇలాంటి పెద్ద ఆస్పత్రులను కర్నూలులో, కాకినాడలో పెట్టారు. వరంగలులో పెట్టబోతున్నారు. అలాగే తిరుపతిలోకూడా. కాని ఇప్పటివరకు పెట్టిన ఆస్పత్రులలో పరిస్థితి తెలిసినవారి ప్రకారం, వాటిపై జరిగిన ఖర్చు కనీసం ఇప్పట్లో సమర్థనీయం కాదు. ఉదాహరణకు కర్నూలు ఆసుపత్రి. ఇక్కడ రోజుకు రెండువందల మంది రోగులుకూడా రారట. అనుభవం ప్రత్యేక ప్రావీణ్యతకల డాక్టర్లను తెచ్చారు. కాని వారికి పరిశీలించడానికి కేసులులేక వారి శక్తిసామర్థ్యాలు నిరుపయోగం అవుతున్నాయి. రకరకాల రోగులు తగినంతమంది వైద్యాలయాలకు రాకపోతే, వాటికి అనుబంధంగా వుండే వైద్యకళాశాల విద్యార్థులకు ప్రత్యక్ష విజ్ఞానం, అనుభవం కలగవు.

### విశాఖ-కాకినాడ కళాశాలలు రెండింటికీ నష్టమే!

కాకినాడలో కళాశాలకోసం పెద్ద ఆసుపత్రి పెడితే, విశాఖపట్టణం వచ్చే రోగుల సంఖ్య తగ్గవచ్చునని, ఇందువల్ల విశాఖపట్టణం వైద్య విద్యార్థులకూ, తగినంతమంది రోగులు లేక కాకినాడ వైద్య విద్యార్థులు ఇరువురూ నష్టపడవచ్చునని అనుకుంటున్నారు. పైగా ఈ కళాశాలలలో బోధన చేసేటందుకు అనుభవజ్ఞులైన టీచింగ్ డాక్టర్లుకూడా కొరతగానే వున్నారు. ప్రభుత్వం వీరికోసం నిర్ణయించిన జీతబాలు ఏమంత ఆకర్షణీయంగా లేనందున అనుభవజ్ఞులైన వైద్యవృత్తి కలవారు వీటిలో ప్రవేశించడం లేదు.

### జంట నగరాలలోని ఆస్పత్రుల స్థితి

హైదరాబాదు నగరంలో ఉస్మానియా జనరల్ హాస్పిటల్, నీలోఫర్ హాస్పిటల్, సరోజినీదేవి ఈ.ఎన్.టి. హాస్పిటల్, టి.బి. హాస్పిటల్, మెంటల్ హాస్పిటల్ సికిందరాబాదులో కె. ఈ. ఎం. జనరల్ హాస్పిటల్ వగైరా వున్నాయి. ఇవికాక చిన్నచిన్న ఆసుపత్రిలు డిస్పెన్సరీలు ప్రభుత్వానివే, చాల వున్నాయి. పై పెద్ద ఆసుపత్రులలో వచ్చే రోగులను బట్టిచూస్తే అందులో ప్రతి ఒక్కదాన్ని టీచింగ్ హాస్పిటల్ గా మార్చవచ్చును. ఎంతోమంది రోగులను స్థలాభావంవల్ల తిప్పి పంపివేస్తూ వుంటారు. దీనికితోడు లంచగొండితనం. నగరంలోని చాలామంది ప్రైవేటు ప్రాక్టీషనర్లు ఈ వైద్యాలయాల్లో పనులు చేస్తూ వుంటారు. వీరిద్వారా వెళ్లకపోతే ఎంత సీరియస్ కేస్ అయినప్పటికీ క్షేమంగా ప్రవేశం లభించడం దాదాపు అసంభవము. ఈ ఆసుపత్రులలో డాక్టర్ల కొరత, మందుల కొరత కారణంగా రోగులు పడుతున్న ఇబ్బందులు అంతాయింత కాదు.

### రోజుకు 2 వేలమందివచ్చే సుల్తాన్‌బజార్ ఆస్పత్రిలో మందులు లేవు!

హైదరాబాదు నగరంలో సుల్తాన్ బజారు అతి జనసమ్మర్దమైన ప్రాంతం. ఇక్కడ నివాసులంత మధ్యతరగతి కుటుంబాలవారు. సివిల్ సర్జన్ కల ప్రభుత్వ ఆస్పత్రి ఒకటివుంది ఇక్కడ. ఈ ఆసుపత్రికి రోజు కనీసం రెండు వేల మంది మందులకోసం వస్తారు. సివిల్ సర్జన్ కాక (అతనికి ఎక్కువగా ఇన్స్‌పెక్షన్, ఎడ్మినిస్ట్రేషన్ బాధ్యతలేవుంటాయి), ఇంకా ఇద్దరు డాక్టర్లు, ఒక లేడీ డాక్టరు వుంటారు. ఈ ఆస్పత్రిలో అధికార్ల జీతనాలక్రింద రూ. 29,600, వ్యవస్థక్రింద రూ. 28,900, అలవెన్సుల క్రింద రూ. 20,400 ఖర్చు సాలీనా అవుతాయి. అయితే మందులకోసం మాత్రం రూ. 10,000 మాత్రమే. రోజూ వచ్చే వేలమంది అందరినీ జాగ్రత్తగాచూసే అవకాశంకూడా మన్ననా డాక్టర్లకూ వుండదు. ఒకవేళ చూసినా ఇవ్వడానికి మందులు చాలినన్ని వుండవు. రాజధానీ నగరంలోనే ఆసుపత్రి స్థితి ఇలావుంటే, జిల్లాలలో ఎలా వుంటాయో చెప్పనక్కరలేదు. కొత్తభవనాలు, ఆలయాల తోపాటు, మందులకోసంకూడా తగు నిధులను కేటాయించాలి.

——

# ఇదీ లోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

పోస్తవారు. ఆనాటినుంచి కాంగ్రెసు పార్టీని [illegible] చేసి పెట్టివారు.

ఒక నిర్ణయమేదీ లేకపోవడం. ఆ [illegible] [illegible]. ఇప్పుడే [illegible] సంబంధించిన [illegible], [illegible] తెరగతోడ వలసివచ్చింది.

కాంగ్రెసు తన దేశానికి ఖనిమందిరే. అంతా కాంగ్రెస్ వారైతే దేశాన్ని పాడుచేసినట్టే, ఎవరి అభిప్రాయాల ప్రకారం వారు పథకాలను నిర్మించుకుని దేశాభ్యుదయానికి పాటుపడడం మంచిదేగదా!

కాంగ్రెసువారు మారిపోయే రోజులు వచ్చినవి. ఆట్లాగావడం శుభం.

కాని దీనికితగినట్లుగా వేరే కట్టుదిట్టాలు కూడా అవసరం.

బహిరంగంగా నాగపూర్ నిర్ణయాల నెదిరించే వారికంటే, అంతరంగికంగా వాటిని అసహ్యించుకునే వారిసంఖ్య కాంగ్రెసులో చాల ఎక్కువగావున్నది. చక్కని కట్టుదిట్టాలు అగ్నిపైకేవలలో చేస్తేనే, ఈ మురికంతా పైటకుపోయి, నిర్మలమైన నీరు వెలువడింది లోనికిరాకేరదు. అంతట ప్రవాహం కావలెను. ప్రవాహంలో దోషం వుండదు.

——

## పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

ఫాల్గుణమాసము

### ధరలు

ఫాల్గుణబహుళ అమావాస్య తిథిఘడియలు కంటె నక్షత్రఘడియలు అధికముగనున్నందున, ధరలధికముగా యుండును.

### ముహూర్తము

మార్చి 27 తేది ముహూర్త దినము.

### చంద్రగ్రహణము

24-3-1959 తేది ఫాల్గుణశుద్ధ పూర్ణిమ మంగళవారం రాత్రి గం. 12-25 నిముషములకు చంద్రగ్రహణముపట్టి గం. 2-51 నిముషములకు విడుచును.

### మార్చితిథులు

| | | | |
|---|---|---|---|
| 21 శని | ఏకాదశి | ఉ | 6-20 గం. ప. |
| 22 ఆది | ద్వాదశి | ఉ | 6-9 గం. ప. |
| | త్రయోదశి | తె | 4-7 గం. ప. |
| 23 సోమ | చతుర్దశి | తె | 4-7 గం. ప. |
| 24 మంగళ | ○పూర్ణిమ | రా | 2-22 గం. ప. |
| 25 బుధ | బహుళ పాడ్యమి | | |
| | | రా | 12-15 గం. ప. |
| 26 గురు | విదియ | రా | 9-53 గం. ప. |
| 27 శుక్ర | తదియ | రా | 7-20 గం. ప. |

——




ఆంధ్రప్రదేశ్ కు ఏజంట్లు:.
సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస
విజయవాడ - సికిందరాబాదు.

# చిత్రజగత్

సమీక్ష

## సతీ తులసి

*** 'భద్రం' ***

కుబ జావారి 'పతీతులసి' చూచిన తరువాత ఆ సినిమాను 'పతీతులసి' అనడం కన్నా ఏ 'అడ్వెంచర్స్ ఆఫ్ జలంధర' అనడం బాగుంటుందేమో ననిపించింది. తులసిని గురించి ఆ చిత్రం చెప్పింది చెప్పడానికి నిజంగా అరగంట ఎక్కువ. చిత్రం ముఖ్యంగా జలంధరుణ్ణి ఓ హాలివుడ్ విలన్ గానూ, కనీసం అందుకు బొంబాయి మక్కీగానూ, చూపించాలని ప్రయత్నం చేసి బ్రహ్మాండంగా విఫలమయింది. ఆ విఫలత ఉన్నంత బ్రహ్మాండంగా మనకు కనిపించలేదంటే అందుకు రచయిత దర్శకుడు యథాశక్తి కల్పించిన ప్రతిబంధకాలన్నింటినీ అతిక్రమించి కొంతకాలంపాటు మనం మర్చిపోలేకుండా ఉండేవిధంగా నటించిన గుమ్మడి ముఖ్య కారణం.

చిత్రంలో ప్రవేశించినప్పటినుంచి తన సామర్థ్యంతో, అతి తేలికైన సన్నివేశాలకు కూడా నిండుతనం కల్పిస్తూ, చిత్రాన్ని తనదిగా చేసుకొన్నాడు గుమ్మడి. రచయిత ఎక్కువ సహకరించకపోయినా, చిత్రాన్ని సగటు స్థాయికి చాల ఎత్తుగా తీసుకుపోయారు.

గట్టిగా ఓ పట్టుబట్టి పదిలోలాలపాటు కూర్చున్న చోటునుంచి కదలకుండా తపస్సు చేసేవాళ్ల తలలు తీసేయడం ఇంద్రుడి అలవాటు. పతివ్రతలయిన వారికి, కాబోయే వారికి ప్రేమదరఖాస్తులు పెట్టుకోవడము ఈయన యింకో అలవాటు. తనను గురించి తపస్సుచేసిన వారికందరికీ అడిగిందల్లా యిచ్చేస్తుండడం శివుడి అలవాటు. ఈ అలవాట్ల ఫలితాలను మార్చడం నారదుడి అలవాటు. ఆపద్ధర్మంలో పగటివేషాలు వేసి రాయిగానో రప్పగానో మారిపోవడం విష్ణువుకు అలవాటు. యీ దేవతల కొందరి అలవాట్లులోని పొరపాట్ల పరిణామాలను పద్దెనిమిదివేల అడుగులకు తక్కువ గాని చిత్రాల్లో చెప్పడం మన సినిమావాళ్లకి అలవాటు. వాటిని ఒక్కసారైనా చూడడం మన అలవాటు. యీ అందరి అలవాట్ల యిటీవలి ఫలితం 'పతీతులసి'.

పతివ్రతలకి వారి భర్తలకి సినిమాలోక ప్రాప్తి రావాలంటే వారికి కొన్ని అర్హతలుండాలి. భర్తలకి దయాదాక్షిణ్యాలేకోశానా ఉండరాదు. వారు తమ అర్ధాంగులను అనుక్షణమూ అనుమానించుచు, అవమానించుచు ఉండవలయును. పతివ్రతలు తమ భర్తలను ఒక క్షణమైనను విడువక, 'నా ప్రాణంబుల నేని గైకొనుడు, నన్ను మాత్రము పొమ్మనకుడు. మీ పాదసేవచే తరింపనిండు' అనుచు భర్త సమీపమున అనిసమయంబులందు దేవుల చిత్తరువులను, విగ్రహములను చూచుచు పాటలు, పద్యములు పాడవలెను. అటులు చేసినచో చిత్రము సమాప్తమవుటకు కొంత పూర్వమూ భర్తకు ప్రాణము పోవుటయో, అంతకు తక్కువ గానిది మరియొక విపత్తుగాని సంభవించును. అప్పుడు పతివ్రతలు మరికొన్ని పాటలు పాడవలయును. వాటిని వినియో వినగోరియో త్రిమూర్తుల సహితముగా దేవతలు సాక్షాత్కరింపవలెను. వారలకందరకును పాతివ్రత్య ప్రాశస్త్యమును వివరించి, వారు కరతాళధ్వనులు చేయుచుండ పతివ్రతలు ఇహలోకయాత్ర చాలింపవలెను.

పతితులసీ కథకి పతివ్రతల యీ పెద్దబాల శిక్షకి అట్టే తేడాలేదు. రాక్షసుండే జలంధరుణ్ణి ప్రేమిస్తుంది తులసి. అప్పైన వాళ్ల తండ్రి వద్దన్నా వినిపించుకోకుండా అతన్నే పెళ్లిచేసికొంటుంది. యీ క్రమకి ఫలితంగా జలంధరుడు ఆమెకి ఓ వరం, సినిమా వున్నంతకాలం కష్టకాలం యిస్తాడు. యీ కష్టాలన్నింటిని ఎదుర్కొని బయటపడి తులసి పతివ్రత అవుతుంది. అమృతం సంపాదించి మీకందరికీ యిస్తానని చెప్పి రాక్షసులకు రాజయిన జలంధరుడు ఆ పనికోసం అన్ని ప్రయత్నాలు చేసి చివరికి శివుడి శూలంవల్ల చచ్చిపోతారు.

సతీ తులసికి ఇతర ఇటీవలి పురాణాలకీ కొన్ని తేడాలు మాత్రం వున్నవి. వాటిలో మనం చెప్పుకోదగింది, దేవుళ్లుచేసే పనులకీ ఓ నీతినియమం, కారణం (మోటివ్) కల్పించాలనే ప్రయత్నం. కొంత జాగ్రత్తగా యీ ప్రయత్నాన్ని చేసివుంటే దేవతలు నిజంగా మన మర్యాదకీ, గౌరవానికీ కొంత అర్హులుగా కన్పించి, యీ మధ్య బాగా దిగజారిపోయిన వారి ప్రతిష్ట కొంత పుంజుకొనేదే. కాని పతితులసి చూచింతర్వాత, దేవతల్లో చాలామంది, అన్యాయాలు అరికట్టడంకంటే, అన్యాయాలు చేయడమే పనిగా పెట్టుకున్న వారిలా కన్పించారు. జలంధరుడుచేసిన అన్యాయాలకంటే, అతను అన్యాయాలకు గురికావడమే ఎక్కువ అనిపించింది.

అసలువారికంటె గెస్టార్టిస్టులే ఎక్కువ అనిపించే యీ చిత్రం తారాగణం కృషి మామూలుగావున్నది. మాటలకంటే పాటలు ఎక్కువ కాబట్టి తాను ఎట్లా నటిస్తున్నానా అని ఎస్. వరలక్ష్మికి ఆలోచించడానికి తీరిక కొరికకూడా లేకుండాపోయింది. కె. వి. ఎస్. శర్మ మాట్లాడుతుంటే ఆవేశంకంటే ఆయాసం ఎక్కువగా వినిపించింది. సంగీతం, డాన్సులు వీనుల విందుగాగాని, కన్నుల పండువుగాగాని మాత్రం లేవు. మాటలు అక్కడక్కడ విష్ణుకథలకు వ్రాసినట్లు వున్నవి. మచ్చుకు: 'వివాదాలతో ప్రజలను రెచ్చగొట్టే నియంత కాదలచారా?'

ఆడవారు తప్పక చూచి ఆనందించదగిన చిత్రం.

## రామాయణం

(2-వ పేజీ తరువాయి)

దివ్యపురుషుఁ డొకండి రావణుఁడు గదరాపుటొండి గడగడవడఁకుచు శాలోచింపఁ దొడఁగెను. అంత నా పురుషుఁడే రావణుని రాకకు కారణంబడిగెను. అంత రావణుఁడు యుద్ధభిక్షకై వచ్చితినని తెలియఁజేయఁగా నతఁడు రావణునిఁగని, "నాతో యుద్ధము సేయుదువా? లేక బలితో యుద్ధము సేయుదువా?" యనియడుగఁగా రావణుఁడు బలితోడనే యుద్ధముచేసెదనని చెప్పెను. ఆ పురుషుఁడు రావణవాంఛితము విని వానితో "రావణా! దానవేంద్రుఁడు బలిచక్రవర్తి సామాన్యుఁడు కాఁడు; మహాశూరుఁడు; ఉదారస్వభావుఁడు; సత్యవంతుఁడు; సుగుణసంపన్నుఁడు; సూర్యునివంటి తేజశ్శాలి; మునివంటివాఁడు; అతఁడే యింద్రుఁడు; అతఁడే వర్షించును; వీచును; జ్వలించును. దేవ, రాక్షస, భూత, మహాత్ములకు సాధ్యుఁడు కాఁడు. అట్టివానితో యుద్ధమునేల? ఆయుననూ పోయి చూడుము" అని చెప్పి రావణుని లోపలకు పంపెను. రావణుఁడు లోపలికి ప్రవేశించి దేదీప్యమానముగా వెలుఁగొందుచున్న బలిఁ గాంచెను. (సశేషము)

# సినిమా వార్తలు

## భట్టివిక్రమార్క సెట్టు బూడిదైంది!

మొన్న పన్నెండవ తేది మద్రాసులోని వరుణా స్టూడియోలో ఓ సెట్టుమీద భట్టివిక్రమార్క తాలూకుపని చురుకుగా సాగుతోంది. తారలు మేకప్ చేసుకొంటున్నారు. ఎవరి పనిలోవారు అటూ ఇటూ తిరుగుతున్నారు. సెట్టుమీదవున్న వాళ్లలో కొందరు చిత్రానికి అవసరమయిన మంటను సృష్టిస్తున్నారు. ఇంతలో ఉన్నట్టుండి సినిమా కోసం చేసిన ఆ మంట పెద్దదై ఆ సెట్టునీ పక్క సెట్టునీ కూడా బూడిదచేసింది. ఫైర్ ఇంజన్లు తొంభై నిమిషాలసేపు పనిచేస్తేగాని ఆ మంటలు పూర్తిగా చల్లారలేదు. దీని నష్టం రెండు లక్షల రూపాయలు.

## ప్రసాద్ ఇల్లరికం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారు తమ చిత్రాన్ని ఏప్రిల్ విడుదలకు సిద్ధం చేస్తున్నారు. మొన్న సెన్సార్ వారికి చూపించి వారిచేతకూడా భళేననిపించుకున్నారు.

యీ చిత్రం పేరు ఇల్లరికం. తారలు నాగేశ్వరరావు, జమున, రేలంగి, రమణారెడ్డి గుమ్మడి, సి. యస్. ఆర్, ఆర్. నాగేశ్వరరావు, గిరిజ, దర్శకత్వం టి. ప్రకాశరావు; చిత్రానికి సదాశివబ్రహ్మం కథ, ఆరుద్ర మాటలు, చలపతిరావు సంగీతం, ఇతర హంగులు.

## శాంతారాంకు గౌరవం

దో ఆంఖే బారాహాత్ చిత్రాన్ని అమెరికా చలనచిత్ర పాత్రికేయులు ఉత్తమ విదేశ చిత్రంగా పేర్కొన్నారు. యీ కొత్త గౌరవాన్ని పొందేందుకు, చిత్రనాయిక సంధ్యతో శాంతారామ్ అమెరికా వెళ్లి అక్కడ భారతదేశపు చలనచిత్ర పరిశ్రమ తరపున గౌరవాన్ని గ్రహించారు.

## ఉత్తమచిత్రం మధుమతి

బొంబాయి సినిమా పత్రిక ఫిలింఫేర్ ఇటీవల జరిపిన బాలట్‌లో గత సంవత్సరం ఉత్తమ చిత్రంగా మధుమతి, నటుడుగా దేవానంద్ (కాలాపాని), నటిగా వైజయంతీమాల, దర్శకుడుగా బిమల్ రాయ్ ఎన్నికయారు. సంగీతానికి, సహాయనటుడికి, నేపథ్యగాయినికి, మాటలకి మొత్తం ఆరు రంగాల్లో యీ చిత్రం ఉత్తమస్థాయి నందుకొన్నదని ఈ బాలెట్ నిర్ణయించింది. ఇన్ని అంశాలా మంచిదనిపించుకొన్న చిత్రం విడుదలయి చాలా కాలమయినా నెల్లూరికి మాత్రం ఇంకా దాన్ని చూసేయోగం ఇప్పుడప్పుడే వున్నట్లు లేదు.


గురజాల డి॥ ము॥ కోర్టులో

So. 531/55. E P. 139/58.

దేబూరి లక్ష్మయ్య —వాది.

మునగా కోటయ్య —ప్రతివాది.

గుంటూరుజిల్లా [illegible] తా॥ [illegible] శివారు దేవరంపాడు గ్రామంలో జప్తు అయి వేలం కావలసిన ఆస్తి వివరాలు దాఖలా 2-వ అయిటం ప్రతివాదితాలూకు భూమి వివరం. 1. డి. నెం. 251/25 యం. 9.00 సెం. పూరా సెంటు.

సర్కారుపాట రు. 1000-0-0.

వేలం తేది 20-4-59.

—కె. నాగేశ్వరరావు, వాదితరఫ్ ప్లీడరు.

పసిరికలు - - కామెర్లు

భయపడపనిలేదు

★

డాక్టరు సి. రామయ్యంగారు, రంగనాయకులపేట — నెల్లూరు.

సునంద స్పెషల్ అంబరు వత్తులను

ఎల్లప్పుడు వాడి, వాటి నిజమైన ఆనందమును పొంది మమ్ము అభినందించండి

అన్నిచోట్ల దొరకును.

సునంద అగరబత్తీ ఫ్యాక్టరీ

1820, అక్బర్‌రోడ్డు - మైసూరు

సంతృప్తిని సౌందర్యాన్నీ రెంటినీ ఇవ్వగలరు



గుండాల

వెంకట సుబ్బారెడ్డి అండ్ సన్సు

నగల వర్తకులు

చిన్నబజారు — నెల్లూరు



# మిన్నువిరిగి మీదబడినా అమలుజరుపుతామంటారు నెహ్రూ

## ★ అది మనదేశ పరిస్థితులకు అనుగుణంకాదంటుంది వారి శిష్యకోటి ★

(మొదటి పేజీ తరువాయి)

గ్రెస్ నుండి విడిపడి డెమొక్రటిక్ పార్టీని స్థాపించారు. వారు భూసంస్కరణలననుసరించి ఆందోళన చేస్తున్నారు. వారు దానిని వ్యవసాయోత్పత్తికంగా కాక రక్షణకంటే, ప్రచార సాధనంగా వినియోగిస్తున్నారు.

హారవములలో ఏ పక్షం పలుకుబడిగల కమ్యూనిస్టులు, కొద్దిమంది సానుభూతి పరులైన మధ్యతరగతి రైతుల వ్యతిరేకతను తెచ్చుకో నిష్టపడటంలేదు. రైతునాయకుడు వై. వి. కృష్ణారావు సహకార వ్యవసాయాన్ని పంచాయితీల స్వాధీనం చేయడానికి విముఖుడైతే; మరి ప్రముఖనాయకుడు రావి నారాయణరెడ్డి సహకార వ్యవసాయానికి ముందు భూసంస్కరణ జరగాలనే అధికార విధానాన్ని సమర్థిస్తాడు.

లోహియా సోషలిస్టుపార్టీ దీనినిగురించి తీవ్రంగా ఆలోచించడమే లేదు. అసలు డాక్టరు నాగపూరు నిర్ణయాలు ప్రజలను చిక్కించుకోడానికి వేసిన వల అని, దానివల్ల అనవసర వాగ్వివాదం చెలరేగుతుందని అభిప్రాయం వెలిబుచ్చారు.

పెద్ద భూస్వాములకు సంబంధించి, మంత్రి తిమ్మారెడ్డిగారు అధ్యక్షుడుగాగల ఫార్మర్స్ ఫోరమ్, సహకార వ్యవసాయం జరిగేపని గాదని భావిస్తే; దాని ఉపాధ్యక్షుడు సహకార వ్యవసాయం కమ్యూనిజానికి దారితీయ గూడదని ఆశిస్తాడు.

### బీహారు

వ్యవసాయ సంస్కరణలు, అధికారం కొరకు కీచులాడే కాంగ్రెస్ ముఠాల చేతుల్లో ఆటబొమ్మగా వుంటున్నది. భూగరిష్ట పరిమితిని మంత్రివర్గం నిర్ణయించినా, దానిని శాసనసభ సెలక్టు కమిటీ ఆమోదించినా, భూగరిష్టపరిమితి బిల్లు వుపసంహరించ బడింది. భూసమస్యమీద మాజీ రివిన్యూమంత్రి, అభ్యుదయ సంస్కరణలకర్త, సీలింగు బిల్లునుకూడా రూపొందించిన శ్రీ కె. బి. సాహే; ముఖ్యమంత్రి శ్రీ శ్రీకృష్ణసిన్హాగారలు వ్యవసాయ సంస్కరణ సమస్యపై రెండువర్గాలుగా చీలివున్నారు.

ముఖ్యమంత్రి శ్రీకృష్ణసిన్హా వ్యక్తిగతంగా గరిష్టపరిమితికిగాని, సహకార వ్యవసాయానికిగాని వ్యతిరేకి గాడు. కాని తనవర్గంలో, తన మంత్రివర్గ సహచరులలో ముఖ్యులైన మాజీమంత్రి యం. పి. సిన్హా, పి. డబ్ల్యు. డి. మంత్రి మహబూబ్ అహమ్మద్, విద్యామంత్రి కుమార్ గంగానంద్ సింగ్, సహకారమంత్రి దీప్ నారాయణసింగ్ వగైరాలు సీలింగుకు, సహకార వ్యవసాయానికి కూడా వ్యతిరేకులు. ముఖ్యమంత్రి గ్రూపుకు చెందిన దర్భాంగ మహారాజాగారి పత్రిక "ఇండియన్ నేషన్"; ముఖ్యమంత్రి వ్యతిరేకులను సమర్థించే బిర్లా పత్రిక "సర్చ్‌లైట్" రెండూకూడా వీటిని వ్యతిరేకిస్తున్నవి. అంతేగాదు, మాజీమంత్రి, గాంధేయుడు జగలాల్ చౌదరి వ్యక్తిగతమైన చిన్న కమతాలే ఆదర్శప్రాయ మంటారు.

ఈ గరిష్టపరిమితిని, సహకార వ్యవసాయాన్ని కాంగ్రెస్‌లో కె. బి. సాహే వర్గము, వెనుకబడిన జాతులకు చెందిన, హరిజన శాసనసభ్యులు బలపరుస్తున్నారు.

బీహారులో ముందు పోరాటం సహకార వ్యవసాయం విషయంలో గాకుండా, గరిష్ట పరిమితి మీదనే ప్రారంభం కాబోతున్నది. ఇందువల్లనే సంయుక్త వ్యవసాయానికి పార్టీలో వ్యతిరేకత యింకా పెరగలేదు.

బీహారు ప్రజాసోషలిస్టుపార్టీ ఆధ్యాత్మిక నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ గ్రామదానము, సహకార వ్యవసాయంద్వారా గరిష్టపరిమితి నిర్ణయం అర్థంలేనిదని, సహకార వ్యవసాయానికి శాసన నిర్బంధం వుండ కూడదని అభిప్రాయం వెలిబుచ్చారు. అందువల్లనే ప్ర. సో. పార్టీవారు నాగపూర్ నిర్ణయాలపట్ల అంత వుత్సాహాన్ని చూపడంలేదు. కాంగ్రెస్‌లోని అభ్యుదయవాదుల అనంత కోటి పిచ్చిచేష్టలలో యీ సహకార వ్యవసాయం ఒకటి కాబోతుందని ప్రజా సోషలిస్టుల అభిప్రాయం. కమ్యూనిస్టుపార్టీకూడా దీనిమీద దృష్టి సారించడంలేదు.

రాజగోపాలాచారి చెప్పేవిధంగా ఒక మితవాద పార్టీని స్థాపించాలనే ప్రయత్నం కనపిస్తున్నది.

### పంజాబు

సహకార వ్యవసాయ వ్యతిరేకోద్యమానికి పంజాబు అఖిలభారతానికి నాయకత్వం వహిస్తున్నది. రాష్ట్రంలోని భూస్వాములు, తమ రాజకీయ సంబంధాలను అవతలపెట్టి, క్రొత్తగా నెలకొల్పబడిన దెహాతి జనతపార్టీ చుట్టు చేరారు. ఇరవైమంది శాసనసభ్యులు కొంతమంది పార్లమెంటు సభ్యులు దీని వెనుక వున్నారు. సహకార వ్యవసాయాన్ని బలపరచే వర్గాలుమాత్రం భిన్నాభిన్నంగా వుండడమే గాకుండ; అయోమయదశలో పడ్డారు.

మంత్రివర్గంలో రావ్ వీరేంద్రసింగ్, సురాజ్ మల్, గ్యాన్‌సింగ్ రారేవాలా, అమరనాథ్, విద్యాలంకార్, మోర్బన్స్ లాల్, గుర్బచన్‌సింగ్ సహకార వ్యవసాయానికి వ్యతిరేకులు. గియానీ కర్తార్‌సింగు మాత్రం ఎటూ లేకుండావున్నారు. నాగపూరులో తీర్మానాన్ని బలపరచిన ముఖ్యమంత్రి ప్రతాపసింగ్ కైరాన్ ఇరుకునపడ్డాడు.

రాష్ట్ర కాంగ్రెస్‌లోకూడా యిలాంటి చీలికలే వున్నవి. ఒక ప్రధాన కార్యదర్శి రావ్ గజరాజ్‌సింగ్ సహకార వ్యవసాయాన్ని వ్యతిరేకిస్తున్న దేహాతి జనతపార్టీని బలపరుస్తూ బహిరంగ ప్రకటన చేశాడు. మరొక కార్యదర్శికూడా సహకార పద్ధతికి వ్యతిరేకుడు. కాంగ్రెస్ అకాలీలుకూడా వ్యతిరేకులే. మెహర్‌చంద్ అహూజా, కామ్రేడ్ రామ్‌చంద్ర లాంటి యువశక్తులు మాత్రం సహకార వ్యవసాయానికి అనుకూలురు. మొన్న బడ్జెటు చర్చలో ఒక్క దర్బారసింగును మినహాయిస్తే ప్రథమశ్రేణి కాంగ్రెస్ నాయకుడెవ్వరూ సహకార వ్యవసాయాన్ని సమర్థిస్తూ శాసనసభలో మాట్లాడలేదు.

జనసంఘంనుండి సహకార వ్యవసాయానికి పెద్ద ప్రతిఘటన వస్తున్నది.

కమ్యూనిస్టులు అధికార విధానాన్ని సమర్థిస్తున్నా, క్రిందశ్రేణివారు సహకార వ్యవసాయ ప్రాధాన్యతను గుర్తించారు.

### బొంబయి

ఈ రాష్ట్రంలోమాత్రం నాగపూరు తీర్మానాలవల్ల కాంగ్రెస్‌లో చీలిక వచ్చేట్టు లేదు. మస్తితప్ప వ్యతిరేకవర్గంలేదు. రాష్ట్రంలో యిప్పటికే 400 సహకార సంఘాలు చక్కగ పనిచేస్తున్నవని, ఈ పద్ధతిని ప్రవేశపెట్టాలని దృఢనిశ్చయంతో వున్నదని, అది, క్లిష్ట సమస్య అనేది తాము గుర్తించామని, సమగ్ర పథకాన్ని ఒక మాసంలోగా యివ్వగలమని ఆర్థికమంత్రి జీవరాజ్ మెహతా శాసనసభలో చెప్పారు.

### రాజస్థాన్

అటు మంత్రివర్గము, యిటు రాష్ట్ర కాంగ్రెసు సహకార వ్యవసాయాన్ని సమర్థిస్తున్నది. ఇదిరెండూకూడా ముఖ్యమంత్రి సుఖాడియావర్గం చేయబోతున్నది. రివిన్యూమంత్రి అధ్యక్షతన ఏర్పడిన సంఘం, ప్రభుత్వ భూములు వ్యవసాయకూలీ సహకార సంఘాలకు మాత్రం ప్రభుత్వభూములివ్వవలసినట్లు వుత్తర్వుచేసింది.

బయట కనబడినంత అనుకూలత లోపల వున్నట్లులేదు. సుఖాడియా వ్యతిరేక వర్గం వారు కాంగ్రెస్ సమావేశానికి హాజరు కావడంలేదు. వీరివల్ల సహకార వ్యవసాయానికి ప్రతిఘటన వుండవచ్చునని అనుమానింప బడుతున్నది.

జిల్లాలలో పరిస్థితి సహకార వ్యవసాయానికి అనుకూలతలేదు. గంగానగర్ జిల్లాకాంగ్రెస్ కార్యదర్శే గరిష్ఠ పరిమితి వ్యతిరేక సంఘానికికూడా కార్యదర్శి అది సహకార వ్యవసాయాన్ని వ్యతిరేకిస్తున్నది.

ఇతర పార్టీలలో జనసంఘం, రామరాజ్య పరిషత్తు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నవి. ప్రజా సోషలిస్టులు, కమ్యూనిస్టులు యింకా నోరు మెదపలేదు. రైతు వర్గంతో వారి కున్న సంబంధాన్నిబట్టి కమ్యూనిస్టులు దీనిని పూర్తిగా సమర్థించడం కష్టసాధ్యమైనపనే.

### పశ్చిమ బెంగాలు

పశ్చిమ బెంగాలు ప్రభుత్వానికి యిప్పటికి యీ విషయమే పట్టలేదు. వ్యక్తిగతంగా కాంగ్రెస్ వాదుల అభిప్రాయాలు యిదమిత్థంగా లేవు. ఏకైకమైన వ్యవసాయం తమ రాష్ట్రానికి కావలసింది యిక నిర్ణయం కావలసివుంది. సహకారశాఖ వుపమంత్రి నాగపూరు తీర్మానాలను సమర్థిస్తూ యిలా అన్నాడు "మాకు కావలసింది వుత్తమ వ్యవసాయం, అధికోత్పత్తి. ఏవిధమైన వ్యవసాయపద్ధతి అనుసరించేది రైతులకే వదిలివేడుతాము"—రివిన్యూ మంత్రి మాత్రం శాసనసభలో మాట్లాడుతూ, రాష్ట్ర భూసంస్కరణల బిల్లులో సమిష్టి వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వబడి వున్నదని ప్రకటించారు.

కమ్యూనిస్టు పార్టీ విధానం స్పష్టంగా లేదు. ప్రజాసోషలిస్టు పార్టీ నాగపూరు తీర్మానాలను సమర్థించింది. కాని సోషలిస్టు యూనిటీ సెంటరు నాయకుడు శ్రీ సుబోధ్ బెనర్జీ పశ్చిమ బెంగాలులోని నేటి పరిస్థితుల్లో సహకార సంయుక్త వ్యవసాయాన్ని ప్రవేశ పెట్టడమంటే, రైతులను దోపిడికి గురిచేయడమేనని వ్యాఖ్యానించారు.

### కేరళ

ఆర్థికమంత్రి శ్రీ అచ్యుతమీనన్ తమ విధానాన్ని గూర్చి శాసనసభలో యీ విధంగా అన్నారు—"ఇక్కడ ఇక్కడా ఏకోద్దేశమేదో కాకుండా, లక్షలాది సామాన్యరైతులు అధునిక వ్యవసాయ పద్ధతులు చేపట్టే విషయం యీ సమయంలో ఆలోచించ దగింది. వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి, విస్తృత ప్రాతిపదికపై సహకార వ్యవసాయం ద్వారానే సాధ్యమనేది సుస్పష్టం. కావున ప్రభుత్వం దీనిమీదనే దృష్టిని కేంద్రీకరిస్తుంది."

సహకార విధానాన్ని విస్తృత పరచడం కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యానికి దోహద మిస్తుందనే ప్రతిపక్ష (కాంగ్రెస్) వాదం సమస్యను క్లిష్టంచేస్తున్నది.

గరిష్టపరిమితి నిర్ణయం బిల్లు శాసనం కావలసి యున్నది.

### మద్రాసు

ముఖ్యమంత్రి కామరాజు మాత్రం కాంగ్రెస్ అధికార వ్యవసాయ విధానాన్ని వుత్సాహంగా బలపరుస్తున్నారు. కాని ప్రతిపక్షులు నాడారుగారి ఈ రాజకీయ ప్రయోజనానికి దోహదమిచ్చేట్టు లేదు. కాంగ్రెస్ మీద భూస్వాములకుండే పలుకుబడి, నాగపూరు తీర్మానాలను అంతసులభంగా అమలు జరపనీదు. సీలింగును, సహకార వ్యవసాయాన్ని హైదరాబాదులో పూర్తిగా వ్యతిరేకించిన ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం, నాగపూరుకు వచ్చేవరకు అధికారతీర్మానాన్ని ప్రవేశపెట్టేవరకు వచ్చాడు. రివిన్యూమంత్రి శ్రీ మాణిక్యవేలునాయకర్, కౌన్సిల్‌లో మాట్లాడుతూ, మైనారు కౌలు సంస్కరణ లను గూర్చి బెదురుపోవద్దని రైతులకు చెప్పారు. వారిపట్ల ప్రభుత్వం నిర్దయగా వ్యవహరించదని హామీయిచ్చారు. గరిష్ట పరిమాణ నిర్ణయ చట్టం యీ సంవత్సరాంతంలోగా శాసనమవుతుంది. కాని అది ఇప్పట్లో అమలు జరుపబడక పోవచ్చు. భూమినిబట్టి పరిమితి వంద ఎకరాలవరకు పోవచ్చు. సహకార సంఘాలను స్థాపించేలోగా మిగులు భూమిని తీసుకునే వుద్దేశ్యం ప్రభుత్వానికి లేదు. అధికార వర్గాలలోనే నాగపూరు తీర్మానాలపట్ల ఇంత విముఖత వున్నదికాబట్టి, యిక ప్రతిపక్షాల వ్యతిరేకతలో ప్రత్యేకత లేదు.

---

### నోటీసు

*

కోవూరుతాలూకా జన్నవాడ గ్రామములో వేంచేసియుండు శ్రీ శంకరేశ్వర స్వామివారి దేవస్థానమునకు నేను హెరిడిటరీ ట్రస్టీగాయుంటూ యిప్పటివరకు నేను విచారించుచూ కోర్టుకు కరస్పాండెన్సు జరుపుచున్నాను. గనుక సదరు దేవస్థానము భూములకు సంబంధించిన రైతులు యీ వప్పందము లోగా శాశ్వతోసహా మక్తాలు నా పరంగా వెంటనే చెల్లించి క్రమమైన రశీదు పొందవలసినది. యితరులవద్ద చెల్లించిన రొఖ్ఖమునకు నా బాధ్యత ఏమిన్నీ లేదు. యిందుకు భిన్నముగా ఎవరు ఏ చర్యలు జరిగించినప్పటికిన్నీ, నేను సివిల్-క్రిమినల్ చర్య జరుపుచూ ఏవరు ప్రాశక్తిని స్వాధీనపరచుకోబడునని తెలియపరచడమైనది.

—చిక్కుడు వెంకటసుబ్రహ్మణ్యం,
హెరిడిటరీ ట్రస్టీ.
జన్నవాడ, 15-3-59.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.